




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNESDAY 13 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 138 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 13 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 138 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## 24 నుంచి మహేశ్‌గౌడ్ పాదయాత్ర



# జల..భద్రం!

**మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు**
**కార్యాచరణతో అప్రమత్తంగా ఉండండి**
**ఉద్యోగులకు సెలవులు రద్దు..**
**అవసరమైతే బడులకు సెలవులివ్వండి**
**కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, ఆగస్టు 12 :
తెలంగాణవ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రాబోయే 72 గంటలపాటు అధికార యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ముందస్తు కార్యాచరణపై రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తప్పిదాలకు తావు లేకుండా.. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న మూడు రోజులు ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు రద్దు చేయాలని నిర్దేశించారు. ఆకస్మిక వరదలు వస్తే లోతట్టు ప్రాంతాల నుంచి ప్రజలను తరలించేందుకు, వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు హెలికాప్టర్లను సిద్ధం చేసి పెట్టుకోవాలని చెప్పారు. హైదరాబాద్‌తోపాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర సమయంలో అందుబాటులో ఉండేందుకు వీలుగా టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని,

## ప్రాజెక్టుల డిజైన్లపై
# దృష్టి పెట్టండి

**నీటి పారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**హైదరాబాద్, ఆగస్టు 12 :**
ప్రపంచవ్యాప్తంగా వస్తున్న కొత్త పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ (సీడీవో)ను ఆధునికీకరించాలని, సకాలంలో ప్రాజెక్టుల డిజైన్లు అందించాలని నీటి పారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల్లికల్లు, డిండి ఎత్తిపోతల పథకం డిజైన్ల త్వరగా ఖరారు చేయాలని సూచించారు. మంగళవారం సీడీవో విభాగంపై నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,

## ఔటర్ వెలుపలకు కాలుష్య పరిశ్రమల
# తరలింపు వేగవంతం

**అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశం**

హైదరాబాద్, ఆగస్టు 12 : హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వెలుపలకు కాలుష్య కారక పరిశ్రమలను తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ఆదాయ వనరుల సమీకరణ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. సబ్ కమిటీ సభ్యుడు, మంత్రి ఉత్తమ్ సమావేశంలో పాల్గొన్నారు. వాణిజ్య పన్నులు, ఖనిజాలు – భూగర్భ వనరుల శాఖలు ఆదాయ ఆర్జనలో మెరుగైన పనితీరు కనబర్చాయని సబ్ కమిటీ సభ్యులు అభినందించారు. సమావేశంలో రాజీవ్ స్వగృహ, హౌజింగ్ బోర్డు



## గట్టు వామన్‌రావు దంపతుల
# హత్య కేసు సీబీఐకి

**సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం కీలక తీర్పు**
**ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు అవసరం**
**నిందితులను మళ్లీ అరెస్టు చేయాల్సిన అవసరం లేదు**
**కొత్తగా అభియోగాలుంటే చేయొచ్చు: ధర్మాసనం**
**పిటిషనర్ అయిన వామనరావు తండ్రికి రక్షణ**
**కల్పించాలని తెలంగాణా ప్రభుత్వానికి ఆదేశం**

**న్యూఢిల్లీ, పెద్దపల్లి, ఆగస్టు 12 :**
తెలంగాణలో సంచలనం సృష్టించిన న్యాయవాద దంపతులు గట్టు వామనరావు– నాగమణిల హత్య కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. కేసును మరోసారి దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడింది. కేసును సమగ్రంగా మళ్లీ దర్యాప్తు చేయాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)ని ఆదేశించింది. పెద్దపల్లి జిల్లా మంథని సమీపంలోని కల్వచర్ల వద్ద 2021 ఫిబ్రవరి 17న గట్టు వామనరావు, ఆయన భార్య నాగమణి దారుణహత్యకు గురయ్యారు. కారులో వెళుతున్న దంపతులను అడ్డగించిన దుండగులు.. నడిరోడ్డుపైనే అత్యంత కిరాతంగా హతమార్చారు. పోలీసులు దర్యాప్తు చేసి,



## మూడో సారి తెరుచుకున్న శ్రీశైలం గేట్లు

**4 గేట్ల ద్వారా లక్ష క్యూసెక్కుల విడుదల**
**సాగర్‌లో 18గేట్ల ద్వారా 1.44లక్షల క్యూసెక్కులు**
**ఆల్మట్టి నుంచి జలాశయాలన్నీ ఫుల్**



# రాహుల్, ప్రియాంకగాంధీ అరెస్టు

బిహార్‌లో చేపట్టిన (ఎస్ఐఆం?)ను వ్యతిరేకిస్తూ రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి నేతలు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. 2024 లోక్? సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, ఇకనైనా ఓట్ల చోరీ జరగకుండా చూడాలని విపక్ష నేతలు డిమాండ్ చేశారు. బిహార్?లో చేసిన ఓటర్ల జాబితా సవరణ (ఎస్?ఐఆర్?)ను నిరసిస్తూ చేపట్టిన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, శరద్? పవార్? సహా ప్రతిపక్ష ఎంపీలు పాల్గొన్నారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద నిరసన ప్రారంభించే ముందు,



# అర్హులైన ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో సభ్యురాలుగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 12 ఆగష్టు / అక్షరం న్యూస్:**
మహిళల ఆర్థిక, సామాజిక స్థిరత్వం సాధనలో భాగంగా జిల్లాలో ఇందిర మహిళా శక్తి కార్యక్రమం క్రింద అర్హులైన మహిళలు, వృద్ధ మహిళలు, దివ్యాంగులు మరియు కిషోర బాలికలను స్వయం సహాయక సంఘాలలో చేర్చేందుకు మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఇప్పటి వరకు స్వయం సహాయక సంఘాలలో లేని అర్హులైన గ్రామీణ మహిళలను గుర్తించి, వారిని సెర్ప్ ఆధ్వర్యంలో ఋణ సౌకర్యాలు, జీవనోపాధి అవకాశాలు, చిన్నతరహా వ్యాపారాల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు అనుసంధానించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే కాకుండా, గ్రామీణ సమాజంలో వారి స్థానాన్ని మరింత బలపరచాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు.
అందులో భాగంగా 60 ఏళ్లు పైబడిన వృద్ధ మహిళలతో 10%-%15 మంది సభ్యుల వృద్ధ స్వయం సహాయక సంఘాలు, దివ్యాంగులతో 5%-%15 మంది సభ్యుల ప్రత్యేక సంఘాలు, అలాగే 15%-%18 సంవత్సరాల వయస్సు గల కిషోర బాలికలతో 10%-%15 మంది సభ్యుల సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సంఘాల ద్వారా వారికి ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సాయం, శిక్షణ వంటి సదుపాయాలను అందించి, వారిని సమాజంలో మరింత చురుకుగా నిలిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామ స్థాయి సహాయక సిబ్బంది, సి సి లు, ఏం ఎస్ ఓబీ లు చురుకుగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అర్హురాలికి ఈ పథకం గురించి అవగాహన కల్పించడంతో పాటు, సంఘాలలో చేరడానికి అవసరమైన సదుపాయాలను అందించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.ఈ సదస్సులో డి ఆర్ డి ఓ విద్యా చందన గ, అధనపు డి ఆర్ డి ఓ నీలేష్ , మహిళా శిశు సంక్షేమ అధికారి శ్ స్వర్ణలత లెనినా , ఎల్డిఎం రామిరెడ్డి , అడల్ట్ ఎడ్యుకేషన్ డి డి అనిల్ , జీఎం ( జి ఐ సి) , జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత , డీపీఎం లు, ఏపీఎం లు, సీసీ లు, ఏం ఎస్ ఓబీ లు పాల్గొన్నారు.

# జల..భద్రం!

వరదల సమయంలో రాకపోకలు లేకుండా చూడాలని సూచించారు. “పశువులు, మేకలు, గొర్రెల కాపర్లు తరచూ వరదల్లో చిక్కుకుపోతున్నారు. వారిని అప్రమత్తం చేయాలి. పశు నష్టం జరగకుండా చూడాలి” అని సూచించారు. అధిక వర్షపాతం నమోదయ్యే జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించాలని సీఎస్ రామకృష్ణారావుకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, క్షేత్రస్థాయిలో అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. “రెండు రోజుల్లో ఎంత వర్షపాతం వస్తుంది.. దానిని ఎలా ఎదుర్కోవాలనే దానిపై మనకు మాన్యువల్స్ ఉన్నాయి. కానీ, వాతావరణ మార్పులతో రెండు గంటల్లోనే రెండు నెలల వర్షపాతం కురుస్తోంది. క్లౌడ్ బర్స్టతో ఊహించనంత నష్టం వాటిల్లుతోంది. ఈ పరిస్థితులను ఎదుర్కొనే వ్యూహాలను సిద్ధం చేసుకోవాలి. ఊహించనంత వర్షపాతం కారణంగానే గతంలో ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ప్రాణ నష్టంతోపాటు భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. అటువంటి ఘటనలు ఎట్టి పరిస్థితుల్లో పునరావృతం కావడానికి వీల్లేదు” అని నిర్దేశించారు. ఒకవేళ, పిడుగుపాటుతో పశువులు, గొర్రెలు, మేకలు చనిపోతే ఎఫ్ఐఆర్ నమోదు చేయించి బా?ధితులకు పరిహారం అందేలా చూడాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలను హెచ్చరించాలి

ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లోకి వచ్చే వరద నీటిపై అవగాహనతో ఉండాలని, నీటి విడుదలపై పూర్తి సమాచారం లోతట్టు ప్రాంతాల ప్రజలకు తెలియజేయాలని నీటి పారుదల శాఖ అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలను సహాయ శిబిరాలకు తరలించాలని, వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. చెరువులు, కుంటల కట్టలు తెగే ప్రమాదం ఉన్నందున ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని, అత్యవసర సమయంలో వినియోగించేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు, స్తంభాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పీహెచ్‌సీల్లో అత్యవసర మందులు సిద్ధం చేసి పెట్టుకోవాలన్నారు. గర్భిణులను తక్షణమే తరలించేలా అంబులెన్సులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.

హైదరాబాద్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

భారీ వర్షాల నేపథ్యంలో నగరంపై కీలక శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లు సమన్వయంతో పని చేయాలని సీఎం రేవంత్ సూచించారు. జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీసు, పురపాలక, విద్యుత్తు, విపత్తుల నిర్వహణ.. ఇలా అన్ని శాఖలూ సమన్వయంతో ముందుకు సాగాలని చెప్పారు. వర్షాల తీవ్రతపై విద్య, ఐటీ శాఖ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు సమీక్ష చేసుకుని అవసరమైతే పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని, ఐటీ కంపెనీలతో మాట్లాడి ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని హైడ్రాకు సూచించారు. అత్యవసర సమాచారాన్ని ఎఫ్ఎం రేడియో ద్వారా కూడా ప్రజలకు చేరవేయాలని తెలిపారు. వాతావరణ హెచ్చరికలను ప్రచార, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని, అదే సమయంలో మీడియా చానళ్లు ప్రజల్లో భయానక వాతావరణం సృష్టించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీఎస్, డీజీపీ తదితరులు పాల్గొన్నారు.

## గట్టు వామన్‌రావు దంపతుల

# హత్య కేసు సీబీఐకి

చార్జిషీట్ దాఖలు చేశారు. అయితే, తన కుమారుడు, కోడలు హత్యపై సీబీఐ దర్యాప్తు జరిపించాలని వామనరావు తండ్రి కిషన్ రావు 2021 సెప్టెంబరు 18న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నిందితులు బెదిరింపులకు పాల్పడుతున్నారని, త్వరగా విచారణ జరిపించి కేసును సీబీఐకి అప్పగించాలని, దోషులకు కఠినంగా శిక్షపడేలా చూడాలని ఆయన పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. అయితే, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని పుట్ట మధుకర్ ప్రమేయంతోనే హత్య జరిగిందని, సీబీఐ విచారణ జరిగితే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి సుదీర్ఘకాలం గా వాదనలు వినిపిస్తున్నారు. ఎట్టకేలకు, తెలంగాణలో ప్రభుత్వం మారడంతో విచారణ ను సీబీఐకి అప్పగించడంలో తమకు అభ్యంతరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అలాగే, న్యాయస్థానం ఆదేశిస్తే విచారణకు తాము సిద్ధమేనని సీబీఐ సైతం అంగీకరించింది. ఈ నేపథ్యంలో ఈ కేసుకు సంబంధించిన ఆధారాలన్నీ సమర్పిస్తే.. పరిశీలించి కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించడంపై నిర్ణయం తీసుకుంటామని సుప్రీంకోర్టు ఈ ఏడాది మే 13న రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ పిటిషన్ మంగళవారం జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది.

గత సుప్రీం ఆదేశాలతో.. హత్యకు సంబంధించిన వీడియోలు, పత్రాల ను సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సమర్పించింది. వామనరావు మరణ వాంగ్మూలం వీడియోపై అనుమానాలు వ్యక్తం కావడంతో ఎఫ్ఎస్ఎల్‌కి పంపించామని చెబుతూ ఆ నివేదికను ధర్మాసనం ముందుంచింది. ఆ మరణ వాంగ్మూలం అసలుదేనని ల్యాబ్ నివేదికలో తేలిందనే విషయాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లింది. అయితే, కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించినా, లేదంటే.. తమనే మరోసారి సమగ్రంగా దర్యాప్తు చేయమన్నా త మకు అభ్యంతరం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదించింది. అయితే.. రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన నివేదికతోపాటు అన్ని రికార్డులను పరిశీలించిన సుప్రీంకోర్టు కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించింది. మరోసారి సమగ్రంగా విచారించాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే.. ఇందులో ఇప్పటికే నిందితులుగా ఉన్న వారిని పోలీసులు అరెస్టు చేశారని, విచారణ తర్వాత బెయిల్‌పై బయటికి వచ్చారని నిందితుల తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో ఇప్పటికే చార్జిషీట్ దాఖలు చేశారని, ఒకసారి ఏదైనా కేసులో చార్జిషీట్ దాఖలు చేస్తే.. ఆ కేసుపై ఏదైనా నిర్ణయం తీసుకునే అధికారం ట్రయల్ కోర్టుకు ఉంటుందని తెలిపారు. చార్జిషీట్ దాఖలు చేశారా? అని ధర్మాసనం ప్రశ్నించగా, అవునని తెలంగాణ ప్రభు త్వం తరఫు న్యాయవాది బదులిచ్చారు. అలాగైతే, గతంలో పోలీసులు అరెస్టు చేసిన నిందితులను మరోసారి అరెస్టు చేయవద్దని సీబీఐని ధర్మాసనం ఆదేశించింది. అయితే.. కొత్తగా అనుమానితులను గుర్తిస్తే, వారినీ నిందితులు గా కేసులో చేర్చితే వారిని అరెస్టు చేయవచ్చని స్పష్టంచేసింది. అలాగే, పిటిషనర్ కు భద్రత కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉం దని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

# రాహుల్, ప్రియాంకగాంధీ అరెస్టు

వారంతా జాతీయ గీతాన్ని ఆలపించారు. అయితే ర్యాలీగా వెళ్తున్న వీళ్లను ట్రాన్స్?పోర్ట్ భవన్? వద్ద పోలీసులు అడ్డగించారు. విపక్ష నేతల ర్యాలీకి ఎలాంటి అనుమతి లేదని దిల్లీ పోలీసులు చెప్పారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ‘ఎస్?ఐఆర్’?, ‘ఓట్? చోరీ’ ప్లకార్డ్?లు, బ్యానర్లు పట్టుకొని విపక్ష నేతలు నినాదాలు చేశారు.

పోలీసుల అదుపులో రాహుల్, ప్రియాంక గాంధీ
నిరసన ర్యాలీకి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ, సంజయ్? రౌత్?, సాగరికా ఘోస్? సహా పలువురు విపక్ష ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

బారికేడ్లు ఎక్కి నిరసన
ఈ ర్యాలీలో పాల్గొన్నవారిలో టీఆర్ బాలు(డీఎంకే), సంజయ్? రౌత్? (శివసేన-యూబీటీ), డెరెక్ ఓబ్రియాన్? (టీఎంసీ), కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, అఖిలేశ్? యాదవ్? (సమాజ్?వాదీ) (%కూనిష్ట్రఅశ్రీవంష్ట్ఖుఝజ (ఘుఎఖుయిఝునఆ%) సహా ఆర్జేడీ, వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొన్నారు. టీఎంసీ ఎంపీలు మహువా మొయిత్రా, సుష్మితా సేన్ (%ూబంష్ట్రఎఓఖు ూవఅ)?%, అఖిలేశ్ యాదవ్? బారికేడ్లను ఎక్కి ఎస్?ఐఆర్?ను వెనక్కు తీసుకోవాలని, ఓట్ల చోరీని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ, పోస్టర్లు పట్టుకుని నినాదాలు చేశారు. కొందరు ఎంపీలు “ఎస్?ఐఆర్ ం ఓట్ల చోరీ = ప్రజాస్వామ్యం కూనీ” అనే బ్యానర్లు పట్టుకుని నిరసన తెలిపారు. ఈసీ, బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రభుత్వంతో కలిసి ఓట్ల చోరీకి పాల్పడిందంటూ ఆరోపణలు చేశారు. రాహుల్ గాంధీ(%=ఖుష్ట్రబశ్రీ +ఖుఅస్త్రఱ%) గతంలో ఇలాంటి ఆరోపణలు చేయగా, వాటిని ఈసీ తిరస్కరించిన విషయం తెలిసిందే. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు (%వీశీఅంశీశీఅ ూవంంఱశీఅ శీట ్ఖుతీశ్రీఖుఎవత్%) ప్రారంభమైనప్పటి నుంచి బిహార్ ఎస్?ఐఆర్?పై చర్చించాలని విపక్షాలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. దీనితో రెండు సభలు తరచూ వాయిదా పడుతూనే వస్తున్నాయి. కేవలం ఆపరేషన్ సిందూర్ ?పై కొంత మేర మాత్రమే చర్చ జరిగింది. మిగతా పార్లమెంట్ కార్యకలాపాలు అన్నీ స్తంభించి పోయాయి.

రాజ్యాంగాన్ని కాపాడడం కోసం పోరాటం
“వాస్తవం ఏమిటంటే వారు మాట్లాడరు. కానీ నిజం దేశం ముందు ఉంది. ఇది రాజకీయ పోరాటం కాదు. ఇది రాజ్యాంగాన్ని కాపాడడం కోసం చేస్తున్న పోరాటం. ఒక మనిషికి ఒక ఓటు కోసం చేస్తున్న పోరాటం. మాకు శుభ్రమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా కావాలి.”



## 24 నుంచి మహేశ్‌గౌడ్ పాదయాత్ర

జనహిత పేరుతో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ చేపట్టిన పాదయాత్ర ఈ నెల 24న పునః ప్రారంభం కానుంది. 24న చొప్పదండి నియోజకవర్గంలో యాత్ర మొదలవుతుంది. 25న వర్ధన్నపేట నియోజకవర్గంలో కొనసాగుతుంది. 26న సాయంత్రం జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంతో పర్యటన ముగుస్తుంది.

ఆ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షీ నటరాజన్‌తో పాటు సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా, రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు(డీసీసీ), ఉమ్మడి జిల్లాల వారీ ఇన్‌చార్జ్‌లతో బుధవారం మీనాక్షీ నటరాజన్, మహేశ్ గౌడ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. స్థానిక ఎన్నికలు, పార్టీ నిర్మాణం, నామినేటెడ్ పోస్టుల భర్తీ తదితర అంశాలపై అభిప్రాయాలు తీసుకోనున్నట్లు సమాచారం.

## ప్రాజెక్టుల డిజైన్లపై దృష్టి పెట్టండి

ఇంజనీర్లు, ఇతర అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సీడీవోను బలోపేతం చేయడానికి తక్షణమే కొత్త నియామకాలు చేపట్టాలని సూచించారు. వందేళ్ల కింద డిజైన్ చేసి, నిర్మించిన నిజాంసాగర్ ప్రాజెక్టు చెక్కుచెదరకుండా ఉందని, అప్పట్లో డిజైన్లు సిద్ధం చేసిన వారి వారసత్వాన్ని పుణికిపుచ్చుకోవాలని పేర్కొన్నారు.

మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యంపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎస్ఏ), జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సిఫారసులతో సీడీవో ప్రతిష్ఠ మసకబారిందని చెప్పారు. సీడీవో పనితీరు పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని.. దీనికి ప్రభుత్వపరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. నీటిపారుదల శాఖలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఇంజనీర్లు ఉన్నారని, వారిని సీడీవోలో నియమించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ సందర్భంగా సీడీవోలో సమస్యలపై మంత్రి ఆరా తీయగా.. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పరికరాల కొనుగోలులో జాప్యం జరుగుతోందని, తగిన శిక్షణ కూడా అవసరమని అధికారులు మంత్రికి తెలిపారు. ఆయా అంశాల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సీడీవో చీఫ్ ఇంజనీర్‌ను మంత్రి ఆదేశించారు.

## మూడో సారి తెరుచుకున్న శ్రీశైలం గేట్లు

నాగార్జున సాగర్, ఆగస్టు 12
: ప్రస్తుత సీజన్‌లో మూడో సారి శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు తెరుచుకున్నాయి. భీమా, తుంగభద్ర నుంచి వస్తున్న వరదతో శ్రీశైలానికి 2.10 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు అధికారులు మంగళవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో నాలుగు గేట్లను ఎత్తి 1.08 లక్షల క్యూసెక్కులను సాగర్‌కు విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల నుంచి 66 వేలు, హంద్రీనీవా సుజల స్రవంతికి 2,818, కల్వకుర్తి ఎత్తిపోతలకు 800, పోతిరెడ్డి పాడుకు 32,000 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో నమోదు అవుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 204.35 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మరోవైపు.. ఎగువన ఆల్మట్టి ప్రాజెక్టుకు 32వేల క్యూసెక్కుల మేర వరద వస్తుండగా... దిగువకు 30వేల క్యూసెక్కులను వదులుతున్నారు. నారాయణపూర్ నుంచి 64వేల క్యూసెక్కులు, తుంగభద్ర రిజర్వాయర్ నుంచి 31వేల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 1.77 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా... 18 క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి 1,44,864 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

%ూదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి

సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 7,086 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 3,910 క్యూసెక్కులను తరలిస్తుండగా.., విద్యుదుత్పత్తి కోసం 28,420 క్యూసెక్కులను వినియోగిస్తున్నారు. సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు(సామర్థ్యం 312.04టీఎంసీలు) కాగా, మంగళవారం సాయంత్రానికి 589.50 అడుగులుగా(310.5510 టీఎంసీలు) నమోదైంది. కృష్ణా బేసిన్‌లో అన్ని రిజర్వాయర్లు నిండుగా ఉండడంతో.. వచ్చిన వరదను వచ్చినట్టే దిగువకు వదులుతున్నారు. కాగా, గోదావరిలో ఎగువ నుంచి పెద్దగా ప్రవాహం లేకపోవడంతో మహారాష్ట్రలోని జైక్వాడి తప్ప... ఏ రిజర్వాయర్ కూడా నిండుగా లేదు. నిజాంసాగర్ ప్రాజెక్టుకు 5184 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో మాత్రమే వస్తోంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 18 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. దిగువ గోదావరిలో భారీ ప్రవాహం ఉన్నా.. నీటి నిల్వకు అవకాశం లేకుండా పోయింది. దీంతో వచ్చిన వరదను వచ్చినట్లు దిగువకు వదిలేస్తున్నారు. గోదావరిలో చిట్టచివరన రాజమహేంద్రవరంలో ఉన్నకాటన్ బ్యారేజీకి 1.31 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా... ఔట్‌ఫ్లో కూడా అంతే ఉంది. ఈ ఏడాది జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటిదాకా కృష్ణా పరిధిలో 105 టీఎంసీలు, గోదావరి పరిధిలో 894.724 టీఎంసీలు సముద్రం పాలయ్యాయి.

## ఔటర్ వెలుపలకు కాలుష్య పరిశ్రమల తరలింపు వేగవంతం

కార్యకలాపాల ప్రగతి పైనా సమీక్షించారు
పెట్టుబడులపై భట్టి, దుద్దిళ్లతో యూకే బృందం భేటీ
రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు గల అవకాశాలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులతో యునైటెడ్ కింగ్‌డమ్(యూకే) ప్రతినిధి బృందం మంగళవారం సమావేశమైంది. వీరితో రాష్ట్రంలో మాల్స్, ఆస్పత్రులు, ఆతిథ్య (హోటల్) రంగాల్లో పెట్టుబడులకున్న అవకాశాలపై ఈ బృందం చర్చించింది. యూకే బృందంలో జైల్స్ మెంబ్రే, మార్క్ అప్టన్, కోనల్ ఫెరేట్, నాగెన్ సనత్‌కుమార్, సాయి రత్నాకర్ పెంటపాటి, ఫణి గుడివాడ, అభి కొమ్మాని తదితరులు ఉన్నారు.

## బాధితులకు భరోసాగా సఖి కేంద్రాలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 12 ఆగష్టు / అక్షరం న్యూస్:**
సఖి కేంద్రాల ద్వారా మహిళల హక్కులపై అవగాహన కల్పించాలని, అన్యాయానికి గురైన బాధితులకు అండగా భరోసా కేంద్రాలు రక్షణ కల్పిస్తాయని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలోని సఖి కేంద్రం, వన్ స్టాప్ సెంటర్, షీ టీమ్, భరోసా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భరోసా, సఖి కేంద్రాలలోని న్యాయ సలహా, మెడికల్, చిన్నారుల, కౌన్సిలింగ్ స్టేట్‌మెంట్ రికార్డింగ్ చేయు గదులను, రిజిస్టర్ రికార్డ్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ ను ఆశ్రయించిన వారి వివరాలను, బాధితులకు అందించిన న్యాయ, వైద్య, వసతి ఇతర సదుపాయాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకొని, సెంటర్ నిర్వాహణ తీరును కలెక్టర్ ఆరా తీశారు. ఇప్పటివరకు 2338 కేసులకు వివిధ రకాల న్యాయ సేవలు అందించినట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ కి వచ్చే బాధితులకు అన్ని రకాల సేవలు, సౌకర్యాలు సమకూర్చి న్యాయం అందించేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళల రక్షణ, సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సఖి సెంటర్లు దోహదపడుతున్నాయని అన్నారు. హింసకు గురైన మహిళలు, యువతులకు ఒకే చోట వైద్య, పోలీసు, న్యాయ సహాయం అందించడం, కౌన్సెలింగ్ ఇవ్వడం, అవసరమైతే తాత్కాలిక వసతి కల్పించడం సఖి సెంటర్లలో చేస్తున్నామని తెలిపారు.గృహహింస, వరకట్న వేధింపులు, పని చేసే చోట వేధింపులు, లైంగిక వేధింపులు, ఆడపిల్లల అమ్మకం, అక్రమ రవాణా తదితర సమస్యలను ఎదుర్కొనే మహళలకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. అన్యాయానికి గురైన మహిళలకు ఏ సమస్య వచ్చినా నేరుగా హెల్ప్ లైన్ 181 ఫోన్ నెంబర్ ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అంతేకాకుండా సఖి కేంద్రానికి హఠాత్తుగా వివిధ కారణాలచే ఇంటి నుంచి బయటకు వచ్చిన బాధిత స్త్రీల కోసం తాత్కాలిక వసతి, అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు వారి తరుపున కేసుల నమోదు, ఎఫ్ఐఆర్ చేయించడం లాంటి సేవలు బాధిత మహిళలకు అందిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఆర్. అరుణ, కో-ఆర్డినేటర్ జి. రాజకుమారి, లీగల్ కౌన్సిలర్ ఇ. అంజని, టి. శ్రావణి, కె. సరిత, యం. సుమలత, యం. పుష్పలత, యన్. నవీన్ కుమార్, సిబ్బంది, అధికారులు తదితరులు ఉన్నారు.

# అతి భారీ వరదల నేపథ్యంలో అధికారులు 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి

సీఎం రేవంత్ రెడ్డి
రాబోయే 3 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా
భారీ నుంచి అతి భారీ వర్షాలు
విద్యుత్ పున:రుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన
జరిగేలా కార్యాచరణ
అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి
ఆకస్మిక వరదల సమయంలో ఎయిర్ లిఫ్టింగ్
చేసేందుకు హెలికాప్టర్లు సిద్ధం చేసుకోవాలి
అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు
టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
వరద పరిస్థితుల ఆధారంగా విద్యాసంస్థలకు సెలవు
మంజూరు పై నిర్ణయం
భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ
చర్యల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్
ద్వారా సమీక్షించిన సీఎం




**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-12 అక్షరం న్యూస్**

అతి భారీ వరదల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని , రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సిన వరద నియంత్రణ చర్యల పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాన్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,లి హైదరాబాద్ ప్రాంతంలో అధికంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇంచార్జి మంత్రి వర్యులు రెవెన్యూ, పోలీసు, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్. ఎఫ్ బృందాలను సిద్ధం చేయాలని, ఆకస్మిక వరదల సమయంలో ప్రజల ప్రాణాల రక్షణకు ఏర్ లిఫ్టింగ్ చేసేందుకు హెలికాప్టర్లు సిద్ధం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. గత సంవత్సరం ఖమ్మంలో మనకు ఎదురైన ఇబ్బందులు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం ఆహారం ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఖమ్మం ,రామగుండం, కరీంనగర్, వరంగల్ వంటి కార్పొరేషన్ ప్రాంతాలలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం ప్రత్యేక అధికారులను నియమించి 24ఐ7 మానిటరింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. కార్పొరేషన్ ప్రాంతాలలో ముందుగానే అవసరమైన బృందాలను సిద్ధంగా పెట్టుకోవాలని అన్నారు. వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో , వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఐటీ సంస్థలతో మాట్లాడి వీలైనంత వరకు వర్క్ ఫ్రం హెూం జారీ చేసేలా చూడాలని, రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకొని విద్యా సంస్థలతో చర్చించి సంబంధిత శాఖ అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎం తెలిపారు.

హైడ్రా, జిహెచ్ఎంసి ,మెట్రో వాటర్ సర్వీస్ శాఖల మధ్య సమన్వయం ఉండేలా చూడాలని అన్నారు. ఫ్లై ఓవర్ పై నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, పంప్ ల ద్వారా నీటిని డ్రైనేజి కు తరలించాలని సీఎం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణించే పశువులకు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయకపోవడం వల్ల సహాయం చేయలేకపోతున్నామని, పోలీసు అధికారులకు సమాచారం అందించి వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు. వరదల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అన్నారు.ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనల పై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. భారీ వరదల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులు దెబ్బతినకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న భారీ నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద సాధ్యమైన మేర విద్యుత్ ఉత్పత్తి చేయాలని అన్నారు. భారీ నీటిపారుదల ప్రాజెక్టులను నింపుకోవాలని, వస్తున్న వరదను అంచనా వేస్తూ అవసరమైన మేర నీరు దిగువకు విడుదల చేయాలని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి గ్రామాలలో భారీ వర్షాల వల్ల చెరువులు తెగి పోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సరఫరా చేయక పోయినప్పటికీ బఫర్ స్టాక్ తో రైతులకు సర్దుబాటు చేశామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియాను రైతులకు సరిపడా సకాలంలో సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. యూరియా అక్రమ రవాణా జరక్కుండా జిల్లాలలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి చర్యలు చేపట్టాలని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మూసి నది ఉధృతంగా పాడుతూనే నేపథ్యంలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వరదలు అనే పద్యంలో కనెక్టివిటీ దెబ్బ తినకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి జిల్లాలో వరదల నియంత్రణ పై టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిలీఫ్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. భారీ వర్షాలు వచ్చిన తర్వాత పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ,లి భారత వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాబోయే మూడు రోజులలో 24 జిల్లాల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎస్ ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్ శాఖ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సిఎస్ ఆదేశించారు. రాష్ట్రంలో ఒకేసారి కుంభవృష్టి వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు వరదలు వచ్చే అవకాశం ఉందని, తక్కువ సమయంలో ఎక్కువ వరద రానున్న నేపథ్యంలో సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యంత్రాంగం సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# చలో బంజారాహిల్స్ పిలుపుతో బిజీ ఏం హిందూ వాహిని నాయకుల అరెస్ట్




**ఓదెల/ పెద్దపల్లి ఆగస్ట్ 12 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్ బంజారాహిల్స్ లోపెద్దమ్మ తల్లి గుడి కూల్చివేతకు నిరసనకు మద్దతుగా వెళ్తున్న బీజేవైఎం నాయకులు దాత రాకేష్ హిందూ వాహిని నాయకులు శతల్ల కుమార్ మేకల రవి యాదవు ల ముందస్తు అరెస్టు చేసిన పోత్కపల్లి పోలీసులు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూబాధ్యత లేని ఈ కాంగ్రెస్ సర్కార్ రాష్టంలో రజాకార్ పాలనా కొనసాగిస్తుందని హిందూదేవాలయాల పై దాడులు పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వ%శీ% ఇందు దేవుని గుడి పై. దాడులు జరుగుతుంటే చూస్తూ నిమ్మకు నిరేత్తి నట్టు ఉంటుందని ఎన్నో యేండ్ల చరిత్ర కలిగిన బంజాహిల్స్ పెద్దమ్మ తల్లీ గుడి ని రోడ్డు మరమ్మత్తుల పేరుతో కూల్చడం సిగ్గు మాలిన చెర్య అన్నారు రాష్టం లో వరుసగా హిందూ దేవాలయాల పైన దాడులను చూస్తుంటే రజాకార్ పాలనాను తలపిస్తుందని అన్నారుదేవాలయాల పైన దాడుల ను ప్రతి హిందువు గమనిస్తున్నారు అని ఇదే విదంగా మీ పాలనా కొన సాగితే రాబోయే కాలంలో మీ కాంగ్రెస్ ప్రభుత్వనికి బుద్ధి చెప్పే రోజులు వస్తాయి అని చెప్పడం హిందూ దేవాలయ ల జోలికి వస్తేయ్ ఊరుకోనే ప్రసక్తి లేదు అని హెచ్చరిక చేయడం జరిగింది

# రాబోయే 2 రోజుల పాటు అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**అత్యంత భారీ వర్షాల నేపథ్యంలో పాటించాల్సిన అప్రమత్తత పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు -12 అక్షరం న్యూస్**




రానున్న 2 రోజుల పాటు పెద్దపల్లి జిల్లాలో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మన పెద్దపల్లి జిల్లాలో ఆగస్టు 13,14 తేదీలలో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. అత్యంత వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జర్గకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడు లెక్క పని చేయాలి

**ఓదెల/ పెద్దపల్లి ఆగస్ట్ 12(అక్షరం న్యూస్)**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొని ఒక సైనికుడు లాగా పని చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ బిజెపి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో బిజెపి

మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలని మరియు రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఫల్యాలను వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా సంపూర్ణ రుణమాఫీ చేయలేదని, రైతుబంధు 15000 ఇవ్వాలని, వృద్ధాప్య మరియు పింఛను 4వేలకు పెంచాలని అదేవిధంగా వికలాంగులకు 4000 ఉన్న పింఛన్లు 6000 పెంచాలని మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2500 ఇవ్వాలని, 18 నెలలు గడుస్తున్న ఇంకా కొత్త అర్హులకు పింఛన్లు మంజూరు చేయలేదని వాటిని త్వరితగతన మంజూరు చేయాలని, ల్లి,ఇవన్నీ ఇచ్చిన తర్వాతనే గ్రామాలలో ఓట్లు అడగడానికి రావాలని ఓదెల మండల శాఖ తరపున డిమాండ్ చేయడం జరిగింది. లిఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకొని మన దేశ ప్రత్యేకను మరియు సైనికుల విజయాలను పురస్కరించుకొని 79 వ స్వతంత్రం వేడుకల్లో భాగంగా హర్గర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలని అలాగే ప్రతి ఇంటిపై మన జాతీయ జెండా ఎగరాలని మన ప్రియతమ నేత నరేంద్ర మోడీ గారు మన దేశ సైనికులకు వందనం తెరపాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భూత్ అధ్యక్షులను శక్తి కేంద్రం ఇన్చార్జిలను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓదెల మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్, తీర్దళ



కుమారస్వామి, చెర్లపల్లి రాజు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు మెరుగు సారంగం, మండల ఉపాధ్యక్షులు రాంనేని రాజేంద్రప్రసాద్, పోలోజు శ్రీహరి, జీదుల రాజయ్య, కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, శతల్ల కుమార్,మేకల రవి, బేరం తిరుపతి,రామనేని రాజు,చింతం సత్తయ్య,మేకల అనిల్, నల్లాల శ్రీపాల్ రెడ్డి, గొర్రె సురేష్, తదితరు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# భారీ వర్షాలకు ప్రమాద స్థాయి రోడ్డుపై నుండి ప్రవచిస్తున్న నక్కల ఒర్రె

**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 12(అక్షరం న్యూస్)**



భారీ వర్షాలకు ప్రమాద స్థాయి వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తున్న నక్కల వాగు ఒర్రె.జమ్మికుంట నుండి కాల్వ శ్రీరాంపూర్ వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి రాత్రి వేళలో ఏం జరుగుతుందో అని భయాందోళనలో ప్రయాణికులు స్థానిక వివరాలకు వెళ్తే ఓదెల మండలంలోని గూడెం గ్రామ సమీపంలో నక్కల వాగు ఒర్రె మంగళవారం కురిసిన భారీ వర్షానికి ప్రమాద స్థాయిగా ప్రవహిస్తుంది జమ్మికుంట నుండి కాల్వ శ్రీరాంపూర్ కు వెళ్లే వాహనాలకు ఇబ్బందికర వాతావరణ ఏర్పడ్డది. భారీ వర్షం రోడ్డుపై వెళ్తుండడంతో వాహనాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున దాన్ని గమనించిన అటు మల్యాల మరి ఇటు గూడెం గ్రామాల యువకులు గ్రామపంచాయతీ ట్రాక్టర్లను తీసుకువచ్చి రోడ్డుకు అడ్డంగా నిలిపి ప్రమాదం పొంచి ఉన్నది ప్రయాణికులు వెళ్లవద్దని చెప్పడంతో పెద్ద ప్రమాదం తప్పిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు భారీ వర్షంతో రోడ్డుపై ప్రవహిస్తున్న నీటిని చూసి వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారని ప్రభుత్వం అధికారులు స్పందించి దీనిపై శాశ్వత పరిష్కారం కనుగొనాలని ఎప్పటికీ వర్షం కురిసినప్పుడల్లా ఇలాంటి వరద నీరు రావడంతో ప్రయాణం ప్రమాదం మీద ప్రయాణమే అవుతుందని ఏదైనా అనుకోని సంఘటన జరిగి పెద్ద ప్రమాదం జరిగితే ఎవరు దీనికి బాధ్యులని అన్నారు వెంటనే దీనిపై చర్యలు తీసుకొని ప్రమాదాలు జరగకుండా నివారణ చేయాలని వాహనదారులు కోరుతున్నారు

# విద్యార్థి ఉద్యమాల దిక్సూచి ఏఐఎస్ఎఫ్.

**విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలుకు సిద్ధం అవ్వండి.**
**భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్( బి ఎన్ ఈ జి ఏ) అమలు చేయలు ఉప్పుశెట్టి రాహుల్ ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి.**

**ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ 12 ఆగస్టు/ అక్షరం న్యూస్ :**

విద్యార్థి ఉద్యమాల దిక్సూచి ఏఐఎస్ఎఫ్ అని ఆ సంఘం జిల్లా మాజీ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని రాహుల్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆవిర్భావ సభల్లో ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పరాయి పాలకుల చెర నుండి భరతమాత విముక్తి కోసం విద్యార్థులను అందరిని ఒక్క తాటిపైకి తీసుకురావటానికి లక్నో నగరాన బెనారస్ విశ్వవిద్యాలయంలో 1936 ఆగస్టు 12న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భవించిందని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం అనంతరం విద్యారంగ సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా ఆనాటి నుండి నేటి వరకు సమరశీల ఉద్యమాలు కొనసాగిస్తున్న ఈ దేశ ప్రథమ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో విద్య ఉపాధి హక్కుల సాధనకై సమరశీల పోరాటాల కు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం వలన పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడుతుందని కేవలం డబ్బున్న వాడే విద్యను అభ్యసించే రోజులు రాబోతున్నాయని ఇటువంటి విద్యా వ్యతిరేక నూతన విద్యా విధానాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా దళిత గిరిజన మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో పుట్టిన ప్రతి బిడ్డకు సమానమైన విద్యను అందించాలని డిగ్రీలు పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్ పి ఎన్ ఈ జి ఏ అమలు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్షిప్, రియంబర్స్మెంట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సృజన, ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజ్ కమల్, శ్రీనివాస్, వినయ్, పవన్, అనిల్, రాకేష్, హరీష్, సతీష్, ప్రియాంక, రమ్య, రోజా, నిరోష, కవిత తదితరులు పాల్గొన్నారు.



# కొత్త మహిళా సంఘాల ఏర్పాటుపై శిక్షణ కార్యక్రమం

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -12(అక్షరం న్యూస్ )**

ఇందిరా మహిళా శక్తి మిషన్-2025లో కింద కోటి మంది మహిళలను స్వయం సహాయక బృందాల్లో చేర్చాలని లక్ష్యం తో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు

కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటుపై ముస్తాబాద్ మండల కేంద్రం లోని శుభోదయ గ్రామ ఐక్య సంఘ కార్యాలయం లో శిక్షణ కార్యక్రమం ఏర్పటు చేశారు.ఈ సందర్బంగా శిక్షణ కార్యక్రమం కు వచ్చిన గ్రామ సమాఖ్య పాలక వర్గ సభ్యులు,వి వో ఏ లతో స్వయం సహాయక సంఘాలలో సభ్యత్వం లేని అర్హులైన మహిళలను గుర్తించి కొత్త ఎస్హెచ్.జి గ్రూపులను ఏర్పాటు చేయాలని మహిళలను స్వయం సహాయక సంఘాలలో చేరడానికి ప్రోత్సహించాలని, ఇప్పటికీ సభ్యులుగా లేని మహిళలను గుర్తించాలని, వారికీ బ్యాంక్ ఖాతా తెరిపించి సంఘ సభ్యులుగా ఏర్పడే విదంగా కృషి చేయాలని వివరించారు మహిళ వృద్ధ, లింగా కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చేసి పేదవారిని చే ర్చాలన్నారు ఈ కార్యక్రమం ఈనెల ఆఖరి వరకు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపిఎం జయసుధ, సిసి లులక్ష్మణ్, శోభన్ బాబు,రమేష్, రాజ్యలక్ష్మి, లీలా రాణి,పద్మ, సరోజన ఎం ఎస్ పాలక వర్గ సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు



## పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ 12 ఆగష్టు / అక్షరం న్యూస్ :**

తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు సౌకర్యవంతమైన, ఆరోగ్యకరమైన, శుభ్రమైన విద్యావాతావరణం కల్పించడమే లక్ష్యం అని అందుకోసం ప్రతి పనిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

కలెక్టర్ పాఠశాల ప్రవేశ ద్వారం నుండి డైనింగ్ హాల్ వరకు, అక్కడి నుండి వసతిగృహం వరకు విద్యార్థులు సులభంగా, సురక్షితంగా నడవడానికి అనువుగా పాదచార మార్గం (పాత్‌వే) నిర్మాణానికి సివిల్ విభాగం అధికారులను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణం అందంగా, ఆహ్లాదకరంగా మారేందుకు చుట్టూ నీడనిచ్చే పెద్ద చెట్లు, వెదురు మొక్కలు నాటడంతో పాటు పండ్ల చెట్లు, ఔషధ మొక్కలను ప్రణాళికబద్ధంగా పెంచాలని సూచించారు. ఈ మొక్కలు విద్యార్థుల ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడేలా సంరక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు.డైనింగ్ హాల్‌లో విద్యార్థుల సౌకర్యార్థం డైనింగ్ టేబుల్స్, కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు, వ్యర్థ పదార్థాల సమర్థమైన నిర్వహణ కోసం కంపోస్ట్ పిట్స్ నిర్మాణం, చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేయడానికి ప్రత్యేక బుట్టలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ సహకారంతో ఇప్పటికే చెత్త బుట్టలను అందుబాటులో ఉంచినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మునగ, కరివేపాకు వంటి ఉపయోగకరమైన మొక్కలను నాటారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటి పెరుగుదల కోసం నిరంతర పరిరక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రత్యేకంగా సూచించారు.కలెక్టర్ మాట్లాడుతూ సిఎస్ఆర్ విభాగం మరియు సివిల్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ సుజాత, పాఠశాల ప్రిన్సిపల్ మైథిలి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, నవభారత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిశు మరణాలను అరికట్టడం అందరి బాధ్యత





### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 12 ఆగస్టు/ అక్షరం న్యూస్ :**

జిల్లా పరిధిలో శిశు మరణాలను పూర్తిగా నివారించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ట్రైనీ కలెక్టర్ శ్రీ సౌరభ్ శర్మ తో కలిసి శిశు మరణాల పర్యవేక్షణ మరియు ప్రతిస్పందన కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఈ సంవత్సరం జిల్లాలో నమోదైన 7 శిశు మరణాలపై వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, జిల్లా వైద్య అధికారులు, వైద్య నిపుణులు, ఫీల్డ్ సిబ్బంది సమగ్ర సమీక్ష నిర్వహించారు. మరణాలకు గల కారణాలను విశ్లేషించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి కఠినంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రాణం అమూల్యమని, సమయానికి తీసుకునే జాగ్రత్తలు శిశువుల ప్రాణాలను కాపాడగలవని ఆయన అన్నారు.మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి ప్రసవం వరకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు సమయానికి చేయించుకునేలా గ్రామస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తరచుగా గర్భిణీల ఇళ్లను సందర్శించాలి. రక్తహీనత నివారణకు పౌష్టికాహారం, అవసరమైన మందులు అందేలా చూడాలి. అంగన్వాడి సిబ్బంది పౌష్టికాహారంపై మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటు గర్భిణీల రిజిస్ట్రేషన్, ఆరోగ్య వివరాలను సక్రమంగా నమోదు చేయాలి. హై రిస్క్ గర్భిణీలకు ప్రత్యేక పర్యవేక్షణ, సమయానికి వైద్య సేవలు అందించాలి.

గిరిజన మరియు గుత్తికోయల ప్రాంతాల్లో పిల్లల ఆరోగ్యం, తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా నిమోనియా పై అవగాహన కల్పించేందుకు వారికి అర్థమయ్యే విధంగా వీడియోలు, కార్యక్రమాలు రూపొందించాలని ఆదేశించారు. స్థానిక వెదురు వంటి వనరులను వినియోగించి ఆరోగ్య సంరక్షణకు అనువైన వస్తువులు తయారు చేసే శిక్షణ ఇవ్వాలని సూచించారు. శిశువులకు మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు అందించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని, దీనిపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, విధానాల అమలు మరియు వైద్య సేవలు అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశం అనంతరం జిల్లా వ్యాప్తంగా క్షయవ్యాధి (టీబీ) నివారణ మరియు అవగాహన కోసం రూపొందించిన గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, వైద్య నిపుణులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 12 ఆగష్టు/ అక్షరం న్యూస్:**

జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరము లో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించా రు. జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం, నియంత్రణ చర్యలు, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ విని యోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలుచేయాలని సూ చించారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలి గే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలనీ సూచించారు. డీ అడిక్షన్ సెంటర్ ద్వారా అవసర మైన వారికి చికిత్స అందించాలన్నారు. అటవీశాఖ అధికారులు వారి పరిధిలోని అటవీభూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్‌పెక్టర్‌కు సూచించారు. ఇంటర్ కళాశాలలో మాదక ద్రవ్యలు వినియోగం వల్ల జరిగే నష్టాలు పట్ల అవగాహన కల్పించడానికి ఈ వారం లో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాలకు వ్యతి రేకంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో విద్యార్థులకు, యువతకు, ప్రజల కు, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యువత గంజాయి డ్రగ్స్‌వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటిదశలోనే కట్టడి చేయాలని, కళాశాలల యాజమాన్యాలు, విద్యా ర్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.ఈ సమావేశం లో జడ్ పి సి ఈ ఓ నాగలక్ష్మి,ఇంటర్మీడిట్ అధికారి వేంకటేశ్వరరావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, రవాణా శాఖ అధికారి వెంకటరమణ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మరియు సంబంధిత శాఖల అధికారుల తదితరులు పాల్గొన్నారు.

### గ్రంథ పాలకులు ఘన సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 12 ఆగస్టు/ అక్షరం న్యూస్:**

కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం లో గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ గారి 133 వ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఎస్ ఆర్ రంగనాథన్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు.మాట్లాడుతూ గ్రంథాలయంలో వర్గీకరణ సిద్ధాంతమును ప్రవేశపెట్టి పుస్తకాల వర్గీకరణ సులువు తరం చేశారని కొనియాడారు. ఆయన సేవ మరువలేనిదని విద్యార్థిని విద్యార్థులు పాఠకులకు వివరించారు. ఈ సందర్భంగా గ్రంథా పాలకులు గ్రంథాలయాలకి ఎనలేని సేవ చేస్తున్నారని వారి సేవల వల్ల ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు పొందుతున్నారని అన్నారు. వారు అమూల్యమైన సమయాన్ని గ్రంథాలయాల కోసం కేటాయిస్తున్నారని వారి సేవలు మరువలేనివని ఈ సందర్భంగా గ్రంథాలయంలో పనిచేసిన గ్రంథ పాలకులను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్ , గ్రంధపాలకురాలు జి. మణి మృదుల విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వసతి గృహాల్లో అన్ని మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / 12 ఆగస్ట్/ అక్షర న్యూస్:**

డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో ఈ విద్యా సంవత్సరం నుండి యూజీ మరియు పీజీ కోర్సులు ప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్‌లో అన్ని మౌలిక సదుపాయాలు సమగ్రంగా అందించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ యూనివర్సిటీ ఆవరణలో విద్యార్థుల వసతి కోసం జరుగుతున్న సివిల్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యూనివర్సిటీలో విద్యనభ్యసించేందుకు సుదూర గ్రామాలు, పట్టణాల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు రానున్నందున, వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా హాస్టల్ గదులు, శానిటేషన్, తాగునీరు, భోజనశాల, భద్రతా ఏర్పాట్లు, విద్యుత్, వంటి అన్ని మౌలిక సదుపాయాలను సమయానుకూలంగా పూర్తి చేయాలని సూచించారు.

విద్యార్థుల విద్యా ప్రగతికి అనుకూల వాతావరణం నెలకొల్పడమే కాకుండా, వారి ఆరోగ్యం మరియు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

అదే విధంగా, యూనివర్సిటీ ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనేలా విస్తృత%శీ%గా ప్లాంటేషన్ చేపట్టాలని, హాస్టల్ పరిసరాలను శుభ్రంగా, సక్రమంగా నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్‌లో యూనివర్సిటీకి వచ్చే విద్యార్థులు,ఉపాధ్యాయులు, పరిశోధకులకు ఇది ఒక ఉత్తమ విద్యా వాతావరణం అందించేలాగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాల సలహా మండలి సిఫారసులు అమలు చేయాలి



**సీఐటీయూ డిమాండ్.**
**వేతనాల పెంపులో సుప్రీంకోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకోవాలి .**
**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /12 ఆగస్టు/ అక్షరం న్యూస్:**

కొత్తగూడెం జిల్లా సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్మిక శాఖధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ మాట్లాడుతూ కనీస వేతనాల సవరిస్తూ 2021 లో విడుదల చేసిన ఐదు ప్రిలిమినరీ ప్రభుత్వ ఉత్తర్వులను యధాతథంగా గెజిట్ చేయాలని కోరారు .కనీస వేతనాలు పై వేసిన సబ్ కమిటీ కి స్వస్తి చెప్పాలని వేతనాల పెంపులో సుప్రీంకోర్టు తీర్పును పరిగణలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 68వ షెడ్యూలు పరిశ్రమ జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు . కనీస వేతనాల సవరణను సుప్రీంకోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకోవాలని కోరారు .ఇప్పటికే కనీస వేతనాల సలహా మండలి ప్రతిపాదనలు పక్కనపెట్టి క్యాబినెట్ సబ్ కమిటీ చేస్తున్న కాలయాపనకు స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారూ. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం పది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ,నాలుగు సార్లు వేతన సవరణ చేసినప్పటికీ అట్టి సూచనలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరైంది కాదన్నారు. 2021 లో 5 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ల ఉత్తర్వులు టిఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిందని, ఆ తర్వాత కార్పొరేట్ మేనేజ్మెంట్ల ఒత్తిడితో ఆ జీవోలను అమలు చేయలేదన్నారు. గెజిట్ చేయకపోవడం వల్ల జారీ చేసిన జీవోలను బుట్టదాఖలు చేసి కార్మిక వర్గాన్ని నష్ట దాయకం చేస్తున్నటువంటి పద్ధతికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటం చేయాలన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం 73వ షెడ్యూల్ పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ ,హమాలీ, స్వచ్ఛమిత్ర, షాపు ఎంప్లాయిస్, పెట్రోల్ బంకు కార్మికులు తదితర పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారీ వర్షాల వల్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై డికొండ రమేష్



**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 12 (అక్షరం న్యూస్)**

మంగళవారం ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై దికొండ రమేష్ తెలిపారు ఈ సందర్భంగా అక్షరం ప్రతినిధులతో మాట్లాడుతూ మంగళవారం ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు గొర్రెలు విపరీతంగా వరద నీరు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని

అదేవిధంగా రాత్రి వేళలో వాహనదారులు జాగ్రత్తగా గమనిస్తూ వెళ్లాలని ఎక్కడైనా రోడ్డుపై నీరు ప్రవహిస్తే పరిశీలన చేసిన తర్వాతనే దాటే ప్రయత్నం చేయాలని అని అన్నారు రోడ్లపై. ఎక్కువ వరదనీరు ఉన్నట్టయితే దాటి ప్రయత్నం చేయకూడదని తెలవకుండా దాటే ప్రయత్నం చేయడం వల్ల ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉన్నందున వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని అదేవిధంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చితిలవస్తులు ఉన్న ఇండ్లలో ఉండకూడదని విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని ఇనుప కరెంటు పోల్స్ ను తాకరాదని అదేవిధంగా రాత్రిపూట ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అత్యవసరమైతేనే తప్ప ఇంటి నుండి బయటకు వెళ్లకూడదని తెలియజేశారు ప్రజలంతా భారీ వర్షాల పట్ల ప్రమాదంగా ఉండి ప్రమాదాలకు జరగకుండా నివారించుకోవాలని కోరారు

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్)

### క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

**మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -12(అక్షరం న్యూస్ )**

ఈ నెల 21,22,23,తేదీలలో 2025-26సంవత్సరం కు గాను మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) అండర్ 14-17బాల బాలికల కు వాలీ బాల్, కబడ్డీ, కోకో, అథ్లెటిక్ క్రీడా పోటీలను పోతుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. మంగళవారం ముస్తాబాద్ మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కన్వీనర్ అనిల్ గౌడ్ తో కలసి వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతోమండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) క్రీడా పోటీల నిర్వహన అంశాలపైన చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రీడలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని., వారిలో క్రీడా నైపుణ్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అంతేకాకుండా, క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి వంటి విలువలను నేర్చుకుంటారన్నారు. మండలం లో సంబంధిత పాఠశాల లు ఈ క్రీడా పోటీలలో పాల్గొనాలని తెలిపారు.ఈ సమావేశంలో ముస్తాబాద్ మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కన్వీనర్ అనిల్ గౌడ్ వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పరుశరాములు, శ్రీనివాస్, శ్యాంసుందర్, రాజశేఖర్, రాజేందర్, స్వప్న, రమాదేవి,గోపి, ఆశి వివిధ వ్యాయామ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గాయత్రి జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 12 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి జూనియర్ కళాశాలలో అట్టహాసంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించడం జరిగింది గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజిని శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్ విద్య అనేది చాలా ప్రాముఖ్యమైనది అని విద్యార్థులు కష్టపడి చదివి అత్యున్నత స్థాయిలో ఎదగాలని మన కళాశాలలో ప్రతి సంవత్సరం ఇంటర్ విద్యలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిస్తున్నారని వారికి అభినందనలు తెలియజేశారు అదేవిధంగా ఈ సంవత్సరం అత్యున్నత ఫలితాలు సాధించాలని సూచనలు చేశారు అనంతరం అల్లెంకి రజిని శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక శిలను శిల్పి ఏ విధంగా తన నైపుణ్యంతో శిల్పంగా మారుస్తాడో అదేవిధంగా గురువులు విద్యార్థులను అన్ని రంగాలలో నైపుణ్యం ఉన్న వ్యక్తులుగా తయారుచేస్తారు కాబట్టి గురువులు చెప్పినట్లుగా సక్రమంగా నడుచుకొని భవిష్యత్తులో ఎదగాలని సూచనలు చేశారు. కే అనుశ్రీ 464/470,బి. శ్రీ హర్షిని 460/470 (ఎంపీసీ) సనా మహవీన్ 436/440 (బైపిసి) లక్ష్మీప్రియ 450/500 (సిఈసి) అదేవిధంగా ఏడుగురు అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించడం జరిగింది. అదేవిధంగా గాయత్రి జూనియర్ కళాశాలలో పని చేసే ఆయమ్మకు నిత్యవసర సరుకులు మరియు డబ్బులు ఇవ్వడం జరిగింది విద్యార్థుల నృత్యాలు అందరిని అలరించాయి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి

**కాంగ్రెస్ ఏళ్ళ బాల్ రెడ్డి**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -12(అక్షరం న్యూస్ )**

ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి పేర్కొన్నారు, మంగళవారం ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలసి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. రూ 30,00,000 లక్షల రూపాయల విలువ గల చెక్కులు అందచేశామని. దీని ద్వారా 90 మంది లబ్ధిపొందారని తెలిపారునిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కె.కె మహేందర్ రెడ్డి ముస్తాబాద్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి లకు లబ్ధిదారులు.కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి-నర్సింలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెల్ముల రామ్ రెడ్డి జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, కరెడ్ల కొండల్ రెడ్డి పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ మహిళా మండల అధ్యక్షురాలు అనిత బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను కుమార్ సీనియర్ నాయకులు ధీటి నర్సింలు ఉచ్చిడి బాల్ రెడ్డి ఎద్దండి మహేందర్ రెడ్డి మచ్చ కొండయ్య జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు...

# కరీంనగర్ బీసీ గర్జనకు వేలాదిగా తరలిరావాలి

**పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 12 అక్షరం న్యూస్**

బీసీ బిడ్డలుగా ప్రతి ఒక్కరు కరీంనగర్ లో రేపు 14వ తారీఖున జరిగే బిఆర్ఎస్ పార్టీ బీసీ గర్జనకు తరలి వెళ్లాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు మంగళవారం పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కార్యకర్తల నియోజకవర్గస్థాయిలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం నుండి వేలాదిగా కరీంనగర్ లో జరిగే బీసీ గర్జనలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న అన్యాయాలను ప్రజలందరికీ తెలియజెప్పాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ బీసీ లకు ఇచ్చిన 42% రిజర్వేషన్ కోసం చిత్తశుద్ధితో లేదని ఆర్డినెన్స్, ధర్నాలు అంటూ కాలం వెళ్లబుచ్చి, చివరకు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యాక బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామంటూ చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు. ఈ విధంగా బీసీలకు అన్యాయం చేసి వారి తప్పిదాలను, చేతగానితనాన్ని ప్రతిపక్ష పార్టీల పైకి నెట్టివేసే క్రమంలో తప్పుడు ప్రచారాలను బీసీ బిడ్డల్లోకి పంపిస్తుందని గ్లోబల్ ప్రచారాలు చేస్తుందని, వాటిని తిప్పి కొట్టి వాస్తవాలను తెలియజెప్పే దిశలో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ బీసీ గర్జనకు పిలుపునిచ్చిందని ఈ గర్జన కార్యక్రమానికి బీసీ బిడ్డలు పెద్ద ఎత్తున పెద్దపల్లి నియోజకవర్గం నుండి వేలాదిగా తరలివెళ్లి బీసీ గర్జనను విజయవంతం చేయాలన్నారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా కాకున్నా అనధికారికంగా 50 శాతానికి పైగా బీసీ బిడ్డలకు స్థానిక సంస్థల ఎలక్షన్ లో అవకాశం కల్పించిందన్నారు మార్కెట్ కమిటీ పాలకవర్గాలలో అన్ని కులాల వారికి అవకాశం తీసుకువచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అని కొనియాడారు 50 సంవత్సరాలకే గౌడన్నలకు చేనేత కార్మికులకు పెన్షన్ కల్పించిన ఘనత కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వాన్నిదని పేర్కొన్నారు. యాదవులకు గొర్లు ముదిరాజులకు చేప పిల్లలు, రజకులకు, నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్తు ఇలా అనేక కార్యక్రమాలను బీసీ బిడ్డల అభివృద్ధి కోసం తీసుకువచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వం మని పేర్కొన్నారు ఇలా అన్ని విషయాలలో బీసీలకు ఎంతో ప్రాధాన్యత మరోవైపు వారి అభివృద్ధి కోసం కార్యక్రమాలు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని, కానీ దానిని మనం చెప్పుకోలేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు బీసీల కోసం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకున్నా కాంగ్రెస్ పార్టీ ప్రతిక్షణం అబద్ధాలతో అసత్యాలు ప్రచారం చేస్తుందని, కానీ ఆనాడు మనం బీసీల అభివృద్ధి కోసం చేసిన వాస్తవాలను కూడా ప్రచారం చేసుకోలేదన్నారు. వారు చేసిన అబద్ధాల గ్లోబల్ ప్రచారాలను ప్రజలు నమ్మి వారికి అవకాశం ఇస్తే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తిరిగి అవే అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఈ అబద్ధాల ప్రచారాలను ప్రజలందరికీ తెలియ చెప్పాల్సిన బాధ్యత బిఆర్ఎస్ కార్యకర్తలపైన ఉన్నదని పేర్కొన్నారు ఆనాడు ఇచ్చిన ప్రతి జిల్లా కేంద్రంలో బీసీల కోసం ఒక పెద్ద కన్వెన్షన్ హాల్ స్టడీ సెంటర్ ఇంతవరకు పట్టించుకున్న పాపాన పోలేదని గౌడ సోదరులకు ప్రతి గ్రామంలో 5 ఎకరాలు ఇచ్చి ఈతవనం పెట్టిస్తారని ఇచ్చిన హామీ రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న హామీగానే పోయిందన్నారు గతంలో ఈత చెట్లు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో హరితహారంలో భాగంగా మనం నాటామని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు యాదవ సోదరులకు గొర్రెల పంపిణీ కార్యక్రమం పట్టించుకోవడం లేదని ప్రతి కులానికి పద్మశాలిలకు గౌడ కులస్తులకు, నాయి బ్రాహ్మణులకు, విశ్వబ్రాహ్మణులకు, వడ్డెరలకు, రజకులకు, మున్నూరు కాపులకు, యాదవులకు, ముదిరాజులకు ఇలా అందరికీ కార్పొరేషన్ ఇస్తానని చెప్పిన ఎన్నికల హామీ ఇంతవరకు దాని ఊసే లేదన్నారు. ఇలా ఎన్నో హామీలను ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోని విషయాన్ని ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. అలాగే చాలా ముఖ్యంగా బీసీ సంక్షేమానికి సంవత్సరానికి 20వేల కోట్లు మంజూరు చేస్తానని చెప్పి ఈ ప్రభుత్వం ఏర్పడి రెండవ సంవత్సరం పూర్తి అవుతున్న 20 పైసలు కూడా మంజూరు చేయలేదన్నారు మహిళలకు ఇస్తానని చెప్పిన 2500, చేయూతలో పెంచుతానన్న చెప్పిన 4000 పెన్షన్ పూసే లేదన్నారు రెండు సంవత్సరాల కాలంలో రెండు నెలల పెన్షన్ కూడా రాలేదని వృద్ధులు చెప్పడం శోచనీయమన్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు రెండు లక్షల కోట్లు అప్పులు తెచ్చినా కానీ ప్రజలకు ఇచ్చిన హామీలు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు ఈ కాంగ్రెస్ పార్టీ ఏదైతే మోసం చేసిందో అబద్ధాలు చెప్పిందో, మభ్యపెట్టిందో ఈ వాస్తవాన్ని ప్రజలందరికీ బిఆర్ఎస్ నాయకులు తెలియజెప్పాలి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు గంట రాములు యాదవ్, జిల్లా మాజీ రైతు సమన్వయ కన్వీనర్ పాల రామారావు పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు గుణపతి, మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, బైరెడ్డి రామిరెడ్డి పిఏసిఎస్ చైర్మన్ సందీప్ రావు, శ్రీరాంపూర్ మండల కన్వీనర్ నిదానపురం దేవయ్య, పిఏసిఎస్ మాజీ చైర్మన్ అల్ల శ్రీనివాస్ రెడ్డి, పెద్దపల్లి మాజీ వైస్ ఎంపీపీ రాజయ్య, నాయకులు మోహన్ రావు, టిఆర్ఎస్వి జిల్లా మాజీ కోఆర్డినేటర్ కోయడ సతీష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్లు, పార్టీ గ్రామ అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు బీసీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాగులో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)ఆగష్టు 12:** మండలంలోని వెల్లి నుండి వచ్చే పెద్ద వాగులో పడి మృతి చెందిన గుర్తు తెలియని. వ్యక్తి శవం మండల కేంద్రంలోని వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న కల్వర్టు గుండా ఎడ్ల మల్లేష్ వ్యవసాయ క్షేత్రం నుండి రైల్వే ట్రాక్ సమీపంలోని చిన్న బ్రిడ్జి వరకు వరద నీటిలో కొట్టుకొని వచ్చిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గుర్తు తెలియని శవాన్ని గమనించిన కొందరు రఘునాదపల్లి పంచాయతీ కార్యదర్శి బాలకిషన్ గౌడ్ సమాచారం అందించారు. దీంతో పంచాయతీ కార్యదర్శి పోలీసులకు సమాచారం తెలిపి గ్రామ పంచాయతీ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు సమాచారం తెలుసుకున్న పోలీసులు సైతం అక్కడి చేరుకొని శవాన్ని వరద నీటి నుండి బయ టకు తీశారు. సుమారు 40 నుండి 45 సంవత్సరాలు వయస్సు కలిగి ఫ్రెంచ్ గడ్డంతో బక్క పలచగా ఉండి సిమెంటు రంగు ఆకుపచ్చని తీగల డిజైన్ ఫుల్ షర్ట్ , బెల్లం, నారింజ రంగు గళ్ల ప్యాంటు వేసుకొని ఉన్నాడని, శవం ముస్లింకు చెందిన వ్యక్తిమి అయి ఉండవచ్చునని ఆటు పోలీసులు, ఇటు గ్రామ పంచాయతీ సిబ్బంది అనుమానిస్తున్నారు. రెండు, మూడు రోజులుగా మండలంలోని పలు గ్రామాలలో తిరుగుతన్న మతిస్థిమితం లేని వ్యక్తి సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికివస్తున్న వెల్లి వాగులో ప్రమాదవశాత్తు పడి వరద నీటిలో కొట్టుకొని వచ్చినట్లు ఉందని పలువురు అంటున్నారు. శవాన్ని గ్రామ పంచాయతి ట్రాక్టర్ లో జనగామ జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించి. గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐఐ డి.నరేష్ తెలిపారు



## ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా గ్రంథాలయ చేర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్**



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-12(అక్షరం న్యూస్)**

ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని,రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు. మంగళవారం ముస్తాబాద్ మండల కేంద్రం లోని తాత్కాలిక గ్రంథాలయం ను సందర్శించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు పోటీ పరీక్షలకు సంసిద్ధం అయ్యేందుకు ఈ గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. మండల స్థాయిలో కూడా గ్రంథాలయాలను నెలకొల్పేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ సామాజిక పరిస్థితులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రభుత్వం ఉద్యోగ నోటీఫికేషన్లు విడుదల చేస్తున్నందున సమయాన్ని వృ?థా చేయకుండా గ్రంథాలయంలో గడుపాలన్నారు త్వరలోనే ఈ తాత్కాలిక భవనంలో పూర్తిస్థాయి సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థులకు మేధావులకు ఈ గ్రంథాలయాన్ని అందుబాటులోకి తెస్తాము అన్నారు జిల్లాలోని ప్రతి మండలంలో గ్రంథాలయాలు పూర్తిస్థాయి వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు దానికి అనుగుణంగానే ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసి విన్నవించడం జరిగిందిఅని వెంటనే స్పందించి ఆర్థిక శాఖ మంత్రి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిధుల విడుదల కోసం సూచించారని తెలిపారు. నెలరోజుల సమయంలోపలనే అన్ని మండలాల్లో పూర్తిస్థాయిలో పుస్తకాలు అందుబాటులో ఉంచి తగిన సదుపాయాలు కల్పిస్తామన్నారుబి ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి పిలిచి గ్రామపంచాయతీ వాడుకుంటున్న స్టోర్ రూమ్ లను కూడా గ్రంథాలయం కు హ్యాండ్ ఓవర్ చేయాలి అని కోరారు కలెక్టర్ గారి తో మాట్లాడి ఈ గ్రంథాలయం కు సంబంధించి మౌలిక వసతులు గ్రామ పంచాయతీకి సంబంధించిన కొత్త స్టోర్ రూమ్ ని నిర్మిస్తామన్నారు అన్నారుబి ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్ యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాళ్ల విజయ్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు ఎద్దండి మహేందర్ రెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు వనిత ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగష్టు 12/అక్షరం న్యూస్ :**

-కేసముద్రం శాఖ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధి స్థానిక భక్త అభయాంజనేయ స్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవ ( స్థాపన దివాస్) కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సంఘటన ప్రముఖ లక్ష్మయ్య, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు కంచు సురేందర్, ఉపాధ్యక్షులు పదిదల కర్ణాకర్ రావు, కార్యదర్శి మధుకర్, సహాయ కార్యదర్శి గుండు దామోదర్, కమిటీ సభ్యులు గుంజ శ్రీనివాసరావు, పింగిలి రాజేందర్ ,ఆలయ ప్రధాన అర్చకులు శ్రావణ్ కుమార్ శర్మ, అర్చకులు భాస్కర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.



# పని గంటలు పెంచుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

ఏపిఏ జి.యం.



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 12 అక్షరం న్యూస్:**
పని గంటలు పెంచుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా అడ్రియాల లాంగ్ వాల్ గని నందు మంగళవారం నిర్వహించిన అవగాహణ కార్యక్రమాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, పని గంటలు పెంచుతూ భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి రూపొందించిన ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఇట్టి అవగాహన కార్యమాన్ని అన్ని బదిలీ(షిఫ్ట్) లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు వివరించారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య,ఎస్వోటుజియం బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మేనేజర్ సునీల్ కుమార్, సీనియర్ పి.రాజేశం ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -12(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన ఇటీవల పోసుకొండ రేణుక మృతి చెందింది. మృతురాలు నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక మాజీ మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ కొమ్మెట రాజ మల్లు ఈ విషయాన్ని గూడెం గ్రామనికి చెందిన చిట్నే ని మాధవి వెంకటేశ్వర రావు, దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన వెంకటేశ్వర రావు దంపతులు ఆయన మృతురాలు రేణుక కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని విద్యా సాగర్ ద్వారా స్థానిక నాయకులు అందచేశారు. మృతురాలకు ముగ్గురు ఆడపిల్లలు ఉండడం వారి ఆర్థిక పరిస్థితి ని చూసి కొమ్మెట శ్రీనివాస్ 25కిలోల బియ్యం అందచేశారు. కుటుంబ సభ్యులు దాతలకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లోమాజీ సర్పంచ్ తాడేపు జ్యోతి ఎల్లం, గాడిచేర్ల రామచంద్రము సిలివేరి స్వామి,మేకల ఎల్లయ్య, సుద్దాల దేవయ్య, పురం రాజిరెడ్డి, మేకల గట్టయ్య, బాలకోమరయ్య, బొమ్మ దేవరాజు, మలేష్, తాడేపు మల్లయ్య, బొమ్మ ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు

# పుష్కర ఘాట్ సత్వరంగా అయ్యేలా చర్యలు తీసుకోండి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 12 అక్షరం న్యూస్:**
రామగిరి మండలంలోని ముస్త్యాల గ్రామ శివారులో గల గోదావరి వద్ద పుష్కర ఘాట్ నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలి అని మంగళవారం ముస్త్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు ఆర్-1 జిఎం లలిత్ కుమార్ ను కోరారు.రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆర్ జి 1 జి ఎం లలిత్ కుమార్ ను కలవడం తెలిపారు ...... ముస్త్యాల గ్రామానికి చెందిన పుష్కర ఘాట్ పనులకోసం గత మూడు నెలల క్రితం ముస్త్యాల గ్రామానికి పుష్కర ఘాట్ కోసం కలవగా సివిల్ డిపార్ట్ మెంట్ వాళ్లను పంపి ఎస్టిమేషన్ చేయడం జరిగింది అని లావణ్య పేర్కొన్నారు. పుష్కర ఘాట్ పనులు మొదలు పెట్టలేదు కావున పుష్కర ఘాట్ పనులు మొదలు పెట్టాలని జిఎం లలిత్ కుమార్ కోరారు. జి ఏం సానుకూలంగా స్పందించి ఎస్టిమేషన్ చేసి కొత్తగూడెం టెండర్ కోసం పంపామని కొత్తగూడెం నుండి ఫైలు తిరిగి రాగానే పనులు మొదలు పెట్టడం జరుగుతుందని జీ ఏం లలిత్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కుల యాదగిరి, కొండ్రా అంజయ్య పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలి

## కేసముద్రం లయన్స్ క్లబ్-నూతన భవన ఆవిష్కరణ, కొత్త కమిటీ ప్రమాణ స్వీకారం స్వీకారంలో లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్. సుధాకర్ రెడ్డి



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 12/అక్షరం న్యూస్ :**
-ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని, సేవా కార్యక్రమాల్లో ప్రతి సభ్యుడు చురుకుగా పాల్గొనాలని,ప్రజల అవసరాలు గుర్తించి,వాటి పరిష్కారానికి కృషి చేయడం మన క్లబ్ అసలైన ధ్యేయమని లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.సుధాకర్ రెడ్డి అన్నారు.కేసముద్రంలో నూతనంగా నిర్మించిన లయన్స్ భవన్ ను ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ ఎన్ సుధాకర్ రెడ్డి సోమవారం రాత్రి ప్రారంభించారు. అనంతరం 21వ కమిటీ ఇన్స్టాలేషన్ వేడుకను కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా కేసముద్రం లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా రెండోసారి మామిడి అశోక్, కార్యదర్శిగా డా.బానోతు మోహన్ నాయక్, కోశాధికారిగా రాపోలు శ్రీనివాస్ తోపాటు కమిటీ బాధ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు సామాజిక సేవలో మరింత చురుకుదనం ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.ఇక్కడి క్లబ్ సొంత భవనాన్ని నిర్మించుకోవడం సభ్యుల ఐక్యత,సేవా గుణానికి నిదర్శనమని అన్నారు. ఇక్కడ భవనాన్ని నిర్మించడం హర్షించదగ్గ విషయమని అన్నారు.అనంతరం లయన్స్ భవన్ కోసం స్థల దాతలు, సహకారం అందించిన డాక్టర్ కటకం చంద్రశేఖర్,చిర్ర యాకాంతంగౌడ్,మామిడి అశోక్,మారం సమ్మిరెడ్డి చిన్నాల కట్టయ్యలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పి.హరికిషన్ రెడ్డి, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. కె.రాజేందర్ రెడ్డి,జిఎంటి మెంబర్స్ శారద,రేవూరి రమణారెడ్డి, క్యాబినెట్ సెక్రటరీ ప్రకాశం, డాక్టర్ పాలడుగు కిరణ్ కుమార్,జోనల్ చైర్మన్ మాధవ పెద్ది వెంకటరెడ్డి, రీజనల్ చైర్మన్ సుభాష్, అనుముల వెంకటేశ్వర్లు, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ కే.చంద్రశేఖర్,ప్రోగ్రామ్ చైర్మన్ చిర్ర యాకాంతం గౌడ్, కో-చైర్మన్ చందా గోపీ, కరివేదుల కృష్ణారెడ్డి,రావుల నవీన్ రెడ్డి,లక్కాకుల సత్యనారాయణ,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయండి

## ఎపీఆర్టీయు టీఎస్ జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 12/అక్షరం న్యూస్:-**
పీఆర్టీయు టీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించ నున్న పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలని పీఆర్టీయు టీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి పిలుపునిచ్చారు. పీఆర్టీయు టీఎస్ కేసముద్రం మండల అధ్యక్షులు గోపాల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బీరం జనార్ధన్ రెడ్డి నేతృత్వం లో మంగళవారం మండలంలోని జడ్పీహెచ్ఎస్,ఎంపీపీ ఎస్ కల్వల, కల్వల మోడల్ స్కూల్,జడ్.పి.హెచ్.ఎస్,ఎంపీపీ ఎస్ తాళ్లపూస పల్లి, జడ్.పి.హెచ్.ఎస్ కేసముద్రం స్టేషన్,జడ్.పి.హెచ్.ఎస్, ఎంపీపీ ఎస్ పెనుగొండ నందు నిర్వహించిన సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర నాయకత్వం,ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పిలుపుమేరకు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ సాధించడానికై సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాదు లోని ఇందిరా పార్కు వద్ద జరిగే పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి ఉపాధ్యాయ లోకం తరలిరావాలని పిలుపునిచ్చారు.ఉపాధ్యాయ సంక్షేమం కోసం పిఆర్టియు టిఎస్ సంఘం అహర్నిశలు కృషి చేస్తుందని,ప్రస్తుతం ఉపాధ్యాయులకు పిజిహెచ్ఎం, ఎస్ఏ, పీఎస్ హెచ్ఎం ప్రమోషన్లు ఇప్పించే విధంగా పీఆర్టియు టీఎస్ కృషి చేసిందని,గతంలో 30 శాతం పీఆర్సీ వచ్చేలా పీఆర్టియు టీఎస్ రాష్ట్ర నాయకత్వం కృషి చేసిందని, ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా మెరుగైన పీఆర్సీ వచ్చేలా, పెండింగ్ డిఏ లు మంజూరు అయ్యేలా కృషి చేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సంఘం కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేలా రాష్ట్ర నాయకత్వం కృషి చేస్తుందని తెలిపారు. టీజీఎంఎస్ అధ్యాపకుల ప్రధాన సమస్యలైన 010 పద్దు ద్వారా వేతనాల మంజూరు,సిపిఎస్ మ్యాచింగ్ గ్రాంట్ పెండింగ్స్,ఆరోగ్య భద్రత కు సంబంధించిన సమస్యలని మన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సాధించుకునేలా జిల్లా,రాష్ట్ర శాఖ పక్షాన కృషి చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్షులు గోపాల శ్రీధర్ తెలిపారు.సంఘం మండల ప్రధాన కార్యదర్శి బీరం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయు టీఎస్ ధ్యేయం అన్నారు.మండలంలో సంఘ సభ్యత్వ నమోదు అధిక సంఖ్యలో చేసి జిల్లాలో అగ్రగామిగా నిలవాలని అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించనున్న పెన్షన్ విద్రోహ దినానికి ఉపాధ్యాయ మిత్రులు భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సంఘం మండల ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అసోసియేట్ అధ్యక్షులు హరికృష్ణ,సీనియర్ సభ్యులు లక్ష్మణమూర్తి, జెల్ల రాజు, కె. రాజు,పిఆర్ఏఎస్ఈ టి వర్కింగ్ ప్రెసిడెంట్ కపిల్ రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్‌పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు

## బీఎస్పీ అధికారంలోకి రావడం ద్వారానే బిసి రిజర్వేషన్లు, బీసీలకు సామాజిక న్యాయం బీసీల అభివృద్ధి జరుగుతుంది బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు -కొండా చరణ్



**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల ఆగస్టు 12/అక్షరం న్యూస్/**
మండల కేంద్రంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షుడు గోగికార్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కొండా చరణ్ హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ లకు రిజర్వేషన్లు సాధించడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ కి కేంద్రంలోని బిజెపి సర్కార్ కి చిత్తశుద్ధి లేదని బీసీలను మాయ చేయడానికి ఓట్లు దండుకోవడానికి కాంగ్రెస్ ఆడుతున్న కపటనాటకమని ఆయన అన్నారు. దేశంలో 1950 నుండి 1993 దాకా 43 సంవత్సరాల పాటు బీసీలకు ఏ రంగంలో రిజర్వేషన్లు అమలు జరగకుండా అడ్డుపడ్డది కాంగ్రెస్సే అని అన్నారు. బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సీ రామ్ పోరాట ఫలితంగా వీపీ సింగ్ సర్కార్ బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ప్రకటించినప్పుడు ఈ రిజర్వేషన్ ప్రకటనకు వ్యతిరేకంగా బిజెపి ఆందోళన పోరాటాలు చేసిందని తెలియజేశారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉండి ఇప్పటి వరకు బీసీలకు చట్టసభల్లో అవకాశం లేకుండా కాంగ్రెస్ బిజెపి ఆటలాడుతున్నాయని అన్నారు.బీసీ సమాజం ఆది నుంచి బీసీలను మోసం చేసుకున్న కాంగ్రెస్ బిజెపి లను నమ్మొద్దని బీఎస్పీగా పిలుపు నిస్తున్నామని తెలిపారు. బీఎస్పీ స్పష్టంగా బీసీ రిజర్వేషన్ల పట్ల బీసీల అభివృద్ధి పట్ల బీసీలకు సామాజిక న్యాయం జరపడం పట్ల చిత్తశుద్ధితోటి పార్టీ పుట్టినప్పటి నుండి ఇప్పటివరకు పోరాటం చేస్తుందని అన్నారు. అంబేద్కర్ దయవల్ల ఆర్టికల్ 340 ద్వారా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని భారత రాజ్యాంగం తెలుపుతున్నప్పటికీ నాడు నెహ్రూ ప్రభుత్వం ఇందిరా సర్కారు బీసీ రిజర్వేషన్లు తుంగలో తొక్కాయి అని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో 56% ఉన్న బీసీలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు ఇస్తామనడం శోచనీయమని అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ కుల గణాలు చేయాలని బిజెపి కుల గణాను చేస్తామని ప్రకటించి ఇన్ని రోజులు అవుతున్నప్పటికీ ఇప్పటి వరకు చేయలేదని విమర్శించారు. అగ్రవర్ణాలకు ఎన్నో పార్టీలు ఉన్నాయని బీఎస్పీ కేవలం బీసీ లకు సామాజిక న్యాయం కోసం రాజకీయ ప్రాతినిధ్యం చట్టసభల్లో ప్రాతినిధ్యం కోసం కోసం ఏర్పాటు చేసిన పార్టీ అని అన్నారు. అగ్రవర్ణ పార్టీలు భారత రాజ్యాంగాన్ని మార్చేసే కుట్రలు చేస్తున్నాయని భారత రాజ్యాంగం ద్వారా ఫలాలు పొందుతున్న బహుజన జాతులు ఐక్యంగా భారత రాజ్యాంగ రక్షణకై బీఎస్పీ తోటి కలిసి రావాలని బి.ఎస్.పి కి అధికారం ఇవ్వడం ద్వారానే బిసి లకు న్యాయబద్ధంగా రాజకీయ అన్ని రంగాల్లో రిజర్వేషన్లు అమలు జరగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

ఈ సమావేశంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు కొండా కౌశిక్ పార్టీ మండల కార్యదర్శి గుర్రాల విజయ్ కుమార్ పార్టీ మండల కోశాధికారి చెన్నం మోహన్ పార్టీ మండల ఈసీ నెంబర్ ఎస్కే జహీరుద్దీన్ పార్టీ మండల ఈసీ నెంబర్ ఎం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం లో సన్న బియ్యం పంపిణి చేసిన ఘనత కాంగ్రెస్ దే

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-12(అక్షరం న్యూస్)**
దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మండలం లో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి, ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి అన్నారుమంగళవారం ముస్తాబాద్ మండలం లోని నామాపూర్ గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లోపాల్గొన్నారు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతు
గత 10 సంవత్సరాలుగా బిఆర్ ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డ్ కూడా పేదలకు అందించలేదని అన్నారు. ఆ ప్రభుత్వ హాయంలో కొందరి రేషన్ కార్డ్ లను,మరి కొందరి రేషన్ కార్డ్ లోని కుటుంబ సభ్యుల పేర్ల ను తొలగించారని ఆయన విమర్శించారుకాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో నూతన రేషన్ కార్డులతో పాటు పాత రేషన్ కార్డ్ లో అదనంగా కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అర్హులందరికీ రేషన్ కార్డ్ లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పార్టీల కతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారుపేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా సాగుతుందని అన్నారు
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళాలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుంది , అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ వడ్డీ లేని రుణాలు అందిస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో నామాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే భాను రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి %-%నర్సింలు వైస్ చైర్మన్ వెలుముల రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ తాడేపు కొమురయ్య, మహిళా మండల అధ్యక్షురాలు అనిత నామాపూర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు గుగ్గిల శ్రీలత,పోతారం సప్న, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు డికొండ దశరథం,నవీన్ గౌడ్, వంశీ గౌడ్, కుమార్,బాల్ రెడ్డి మరియు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు నామాపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఏసీబీ వలకు చిక్కిన మండల సర్వేయర్

**... రైతు నుండి పదివేల రూపాయలు ఫోన్ పే ద్వారా లంచం**

**... అడ్డంగా దొరికిపోయిన సర్వేయర్**



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 12 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లాలో మరో అవినీతి చేప ఏసీబీ అధికారులకు పట్టుబడింది. ఓ రైతు నుండి పదివేల రూపాయలు లంచం తీసుకుంటూ మండల సర్వేయర్ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. ఓ రైతు ద్వారా ఫోన్ పే నుండి మండల సర్వేయర్ అకౌంట్ కు పదివేల రూపాయలు ట్రాన్స్ఫర్ చేయగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు.ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న సర్వేయర్ పెండ్యాల సునీల్ ఫోన్ పే ద్వారా 10 వేలు లంచం తీసుకుంటుండగా బుధవారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల విచారణ ప్రారంభించారు.నాగార్జున రెడ్డి అనే రైతు భూమి సర్వే చేసి పంచానమా ఇవ్వడానికి 10 వేలు సర్వేయర్ సునీల్ డిమాండ్ చేయగా సదరు రైతు ఏసీబీ అధికారులను సంప్రదించారు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు సర్వే యర్ సునీల్ అకౌంట్ ఫోన్ పే ద్వారా 10000 రూపాయలు ట్రాన్స్ఫర్ చేశారు. ఏసీబీ అధికారులు పకడ్బందీగా పట్టుకున్నారు.

## పెండింగ్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు-12 అక్షరం న్యూస్**
జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీక్ష నిర్వహించారు. సిసి రోడ్లు, ఆసుపత్రి మరమ్మత్తులు, సబ్ సెంటర్ల నిర్మాణం పనులు పురోగతి వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తరపున మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పూర్తిచేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు సీట్ల కేటాయింపు

**...జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్**

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు- 12 అక్షరం న్యూస్**
2025-26 విద్యా సంవత్సరానికి హైదరాబాద్ లోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్లలో 1వ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో సీట్ల కేటాయింపు లాటరీ పద్ధతిలో పూర్తి చేశామని జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (బేగంపేట) నందు ప్రవేశాల కొరకు లాటరీ పద్ధతిన ఎంపిక ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా లిజిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ మాట్లాడుతూ,లి జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము (2) సీట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించామని, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, తల్లిదండ్రుల సమక్షంలో లాటరీ పద్ధతిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశాల కోసం విద్యార్థులను ఎంపిక చేసామని అన్నారు. ఒకటవ తరగతిలో రాంపల్లి గ్రామానికి చెందిన కాదాసీ సిసిర, మేడిపల్లి గ్రామానికి చెందిన దొబ్బిలల అద్విత్ కుమార్ లను లక్కీ డ్రాప్ ద్వారా ఎంపిక చేశామని అన్నారు., ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి మాధవి, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ కే నరేందర్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## వాసవి మాత కు పంచామృతాలతో అభిషేకం



**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల ఆగస్టు 12/అక్షరం న్యూస్/**
శ్రావణమాసం శ్రావణ మంగళవారాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని త్రికూట దేవాలయం నందు కొలువై ఉన్న శ్రీ వాసవి మాత కు ఆలయ అర్చకులు పంచామృతాలతో అభిషేకాన్ని నిర్వహించారు. ముందుగా అర్చకులు గణపతి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి వివిధ పండ్ల రకాలు కలిగిన 108 బిందెలతో అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారికి 108 కేజీల పసుపు 108 కేజీల కుంకుమతో అర్చన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అర్చకులు తెలిపారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులైయ్యారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ నిర్వహకులు అన్ని ఏర్పాట్లను చేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన త్రికూట ఆలయ కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

## బీఎస్పీ బలోపేతానికి కృషి చేయాలి



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 12 అక్షరం న్యూస్**
గ్రామ స్థాయి నుండి బహుజనులు ఏకం చేసి బీఎస్పీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పెగ నరేష్ పిలుపునిచ్చారు. బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా సమీక్ష సమావేశం మంగళవారం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశనికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇంఛార్జి నరేష్ జిల్లాలో బీఎస్పీ పార్టీ పరిస్థితులను అసెంబ్లీ, సెక్టార్, బూత్ స్థాయి కమిటీల రిపోర్ట్ ను పరిశీలించారు. కమిటీలు లేని ప్రాంతంలో కార్యకర్తలను సమావేశపర్చి కమిటీలను నియమించాలని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీని గెలిపించుకోవాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు పూర్తి రుణమాఫీ చేయడంలో, సన్న రకాల వరి ధాన్యానికి ఇవ్వాల్సిన రూ 500 బోనస్ హామీలను పూర్తిగా మర్చిపోయారని విమర్శించారు. బిసి ప్రధాని అని చెప్పుకునే నరేంద్ర మోడీ దేశంలో బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాలలో జనాభా లెక్కలప్రకారం సామాజిక న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, రామగుండం అసెంబ్లీ ఇంఛార్జి జింక ఉదయ్, అసెంబ్లీ అధ్యక్షుడు జనగామ లింగయ్య, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు బొంకూరి దుర్గయ్య, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద, నాయకులు జనగామ అంజయ్య, పల్లికొండ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయానికి గుడిగంటలు బహూకరణ



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 12 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ దేవాలయంలో పోగుల భూమయ్య స్మారకార్థం పోగుల స్వప్న మహేష్ 3 గుడిగంటలు బహుకరించారు. దేవాలయంలో మంగళవారం గుడి గంటలను గౌడ సంఘం నాయకులకు అందజేశారు ఈ సందర్భంగా భూషణ వేణి సురేష్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపు, దయవల్ల వారికి కోరిన కోర్కెలు తీరడంతో గుడిగంటలు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు రేగుంట సురేష్ గౌడ్, సభ్యులు తిర్రి సమ్మయ్య గౌడ్, రేగుంట ప్రభాకర్, తిర్రి రఘు, తిర్రి శ్రీనివాస్ గౌడ్, బొబ్బిలి శంకరయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, పలువురు భక్తులు పాల్గొన్నారు

## అఖిలభారత అయ్యప్ప దీక్ష ముస్తాబాద్ మండల అధ్యక్షుడిగా మెరుగు అంజగౌడ్





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-12(అక్షరం న్యూస్)**
అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ముస్తాబాద్ నూతన కార్యవర్గాన్ని శాంతి స్వరూపులు రాజు గురు స్వామి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులు గా మేరుగు అంజాగౌడ్ ప్రధాన కార్యదర్శి గా ఆరుట్ల మహేష్ రెడ్డిఉపాధ్యక్షులుగా :డాకూరి నాగరాజు, సడిమేల ఎల్లం,కోశాధికారిగా కాల్వ బాలాజీకార్యదర్శి గా ఆనందరావు,సంయుక్త కార్యదర్శలుగా బాలసాని శ్రీనివాస్, గోపిశెట్టి సంతోష్ గౌరవ సలహా దారులుగా గందె రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం అయ్యప్ప దీక్షను, దాని నియమాలను, ప్రాముఖ్యతను ప్రజలలో ప్రచారం తో పాటు అయ్యప్ప భక్తులకు అవసరమైన సహాయాన్ని అందిస్తామని,తెలిపారు

## పలు ఎరువులు దుకాణాలు ఆకస్మిక తనిఖీ



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 12/అక్షరం న్యూస్ :**
-కేసముద్రం మండలంలో ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఇంచార్జ్ కలెక్టర్ మహబూబాబాద్ లెనిన్ వత్సల్ టొప్పో ఉప్పరపల్లి క్రాస్ లో గల తనిఖీ ఓలం, బస్వారాజం ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి,షాప్ లో గల యూరియా నిలువలను తనిఖీ చేయడం జరిగింది.వారు స్టాక్ రిజిస్టర్, బ్యాలెన్స్,పి ఓ ఎస్ మిషన్ బాలన్స్,గోడం బ్యాలెన్స్,స్టాక్ బోర్డు వివరాలు ఇన్వైస్లను తనిఖీ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ ఎరువుల డీలర్లు ఎవరైనా యూరియా ను బ్లాక్ మార్కెటింగ్ చేసినా,అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.రైతులకు పిఓఎస్ మిషను మరియు ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే యూరియాను,ఇతర ఎరువులను సప్లై చేయాలని వారు కోరారు.నియమ నిబంధనలు అతిక్రమించిన ఎరువుల డీలర్ల పై నిత్యవసరం వస్తువుల చట్టం 1955 మరియు ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు సూచించారు.ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్,బిల్ బుక్కులు,ఇన్వైస్లు,స్టాక్ బోర్డులు అప్డేట్ చేయాలని వారు సూచించారు.కేసముద్రం మండలంలో ప్రైవేటు దుకాణాల వద్ద 90 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, రైతులు,నానో యూరియాను పైపాడుగా పిచికారి చేసి వివిధ పంటలలో మంచి పంట దిగుబడులను పొందాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో,తాసిల్దార్ కేసముద్రం వివేక్,మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న,స్టేషన్ హౌస్ ఆఫీసర్ మురళీధర్ రాజ్,ఎంపీ ఓ శ్రీ హరి ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి కె రవివర్మ పాల్గొన్నారు.

## పంద్రాగస్టు సందర్భంగా పలుచోట్లలో ముందస్తు తనిఖీలు



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 12/అక్షరం న్యూస్ :**
మహబూబాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో కేసముద్రం పట్టణం మరియు ఇంటి కన్నె లోని రద్దీ గల ప్రదేశాలైన రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ మరియు వ్యవసాయ మార్కెట్ కేసముద్రం ప్రాంతాలలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు తనిఖీలు నిర్వహించి అలాంటి జరుగుతే చట్టరీత్య తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ తనిఖీల్లో బాంబు స్క్వాడ్ బృందం , స్పెషల్ పార్టీ మరియు కేసముద్రం ఎస్సై మురళీ ధర్, పిఎస్ఐ నరేష్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు అని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు.

## బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 12:**
మండలంలోని కోమల్ల నుండి శివాజీనగర్, మల్లంపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బిజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని కోమల్ల గ్రామంలో మంగళవారం ఆయన కంకర తేలిన రోడ్డును గ్రామస్థులతో కలిసి పరిశీలించి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన తాటికొండ రాజయ్య, ప్రస్తుత స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గ్రామీణ రోడ్లను పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వల్లాల ఉపేందర్, బాల్నే వెంకటయ్య, మంద రాములు మంకెన అన్నపు రెడ్డి, బండి యాదగిరి, బానోతు చంద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ యజమానుల సంక్షేమానికి కృషి కొనసాగుతుంది

## ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, ఆగస్టు 12:**
"లారీ యజమానులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తాను. అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా ముందుకు తీసుకెళ్తాను" అని రామగుండం శాసనసభ్యులు, లారీ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం లైన్ యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, మంగళవారం సంఘ అధ్యక్షులు కుందూరు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన స్థానిక లారీ యార్డులో జరిగిన ఘన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన స్వర్గస్తులైన లారీ యజమానుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1,00,000 చొప్పున మృతుల సహాయనిధి చెక్కులు అందజేసి, యార్డులోని డీజిల్ బంక్‌ను పునఃప్రారంభించారు. లారీ యజమానుల భారం తగ్గించేందుకు టైర్లపై 50 శాతం క్రెడిట్ సదుపాయాన్ని ప్రారంభించారు. ఆర్ ఎఫ్ సి ఎల్ బొగ్గు లోడింగ్‌కు సంబంధించిన కాంట్రాక్టులు, రేట్లు, ఇతర సమస్యలపై సమగ్ర చర్చ జరిపి పరిష్కార మార్గాలను సూచించారు. యార్డు ముందు భాగంలోని కందుకాన్ని పూడ్చడం వంటి అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టనున్నట్టు వెల్లడించారు.కార్యక్రమంలో సంఘ సభ్యులు, లారీ యజమానులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, విభిన్న విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## ఇబ్రహీంపూర్ పెద్ద చెరువు మత్తడికి పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 12:**
మండలంలోని ఇబ్రహీంపూర్ పెద్ద చెరువు నిండి మంగళవారం మత్తడి పోయడం తో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాద్యకుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి తదితరులు కొబ్బరి కాయలు కొట్టి పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతో బొమ్మకూరు రిజర్వాయర్ నుండి కాలువల ద్వారా గోదావరి జలాలను విడుదల చేయడం వల్ల మం డేలగూడెం చెరువు నిండి మత్తడి పోయడం, ఆ వరద నీటితో ఇబ్రహీంపూర్ చెరువు కుడా నిండి మత్తడి పోస్తుండడం. శుభాపరిణామమని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యకుడు కోళ్ల రవిగౌడ్, కాంగ్రెస్ నాయకులు నామాలబుచ్చయ్య, ఎండి. బాషమియా. తోటకూరి రమేష్, పర్మ సిద్ధేశ్, గాదె మహేందర్ రెడ్డి, పోకల శ్రీనివాస్, లక్ష్మయ్య, హయ్యత్ ఆలీ, ఎండి.గౌస్, షబ్బీర్ మియా,మేడిపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ జెడ్ పిలో రామగుండం మండల స్థాయి ఎఫ్ ఎల్ ఎన్ మేళా



**జ్యోతినగర్ ఆగస్టు 12పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేష్ అధ్యక్షతనజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ టి పి సి లో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాల లకు మంగళవారం జరిగిన ఎఫ్ ఎల్ ఎన్ - టి ఎల్ ఎం మండల స్థాయి మేళా కు పెద్దపల్లి జిల్లా విద్యాధికారి డి మాదవి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ఈ రోజు,రేపు జిల్లా లోని 14 మండలాల్లో మండల స్థాయి మేళాలు నిర్వహించి అందులో ఎంపికైన పాఠశాలలు ఈ నెల 20 నాడు జరిగే జిల్లా స్థాయి మేళలో పాల్గొంటారని,టి ఎల్ ఎన్ ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు అర్ధవంతంగా బోధన అందుతుందని, రాష్ట్ర విద్యావ్యవస్థలో జిల్లాను ముందంజలో ఉండేలా ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.



రామగుండం మండల స్థాయిలో ఎంపికైన పాఠశాలలు
1.ప్రాథమిక పాఠశాల రామగుండం
2.ప్రాథమిక పాఠశాల గాంధీపార్క్ తె. మి
3.ప్రాథమిక పాఠశాల గాంధీపార్క్ ఉ.మి
4.ప్రాథమిక పాఠశాల గంగనగర్ ఉ.మి
5.ప్రాథమికోన్నోత పాఠశాల లక్ష్మిపూర్
6.ప్రాథమిక పాఠశాల సుభాస్ నగర్
7.ప్రాథమికొన్నత పాఠశాల దుర్గయ్యపల్లి
8.ప్రాథమిక పాఠశాల శాంతినగర్
9.ప్రాథమిక పాఠశాల అడ్డగుంటపల్లి
10.ప్రాథమిక పాఠశాల ఆటోనగర్ ఉ.మి

ఎంపికైన పాఠశాలలు ఈ నెల 20న జరిగే జిల్లాస్థాయి టి ఎల్ ఎం మేళలో పాల్గొంటాయని మండల విద్యాధికారి జింక మల్లేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ పి రవీందర్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జయరాజు, భవాని, శారదా, బూమయ్య, సి ఆర్ పి లు రామ్ కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీలత, గౌస్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## అందానికి.. బొప్పాయి గింజలు



బొప్పాయి గింజల్లో పుష్కలంగా ఉండే ఎంజైమ్స్ చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కెరొటిన్ ఉత్పత్తికి తోడ్పడతాయి. చర్మసౌందర్యాన్ని పెంపొందించే ఔషధగుణాలు వీటిలో మెండుగా ఉంటాయి.చెంచా బొప్పాయి గింజలను మిక్సీలో మెత్తగా చేయాలి. ఇందులో చెంచా చొప్పున కొబ్బరినూనె, తేనె, నాలుగైదు చుక్కల విటమిన్ సీ ఆయిల్ కలిపి ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 10 నిమిషాలు ఆరనిచ్చి గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఆపై రెండు చుక్కల కొబ్బరినూనెతో ముఖాన్ని మృదువుగా మర్దన చేస్తే చాలు. యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉండే ఈ గింజల లేపనం చర్మానికి మాయిశ్చరైజర్‌గా పనిచేసి, మృదుత్వాన్ని అందిస్తుంది. యాంటీ ఏజింగ్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ముఖంపై గీతలను రానీయవు. కొలాజెన్‌ని పెంచుతాయి. ప్రొటీన్లు, విటమిన్లు సహా ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉండటంతో ముఖాన్ని ఆరోగ్యంగా మెరిసేలా చేస్తాయి. వృద్ధాప్యఛాయలను దరి చేరనివ్వవు. వారానికి రెండు మూడుసార్లు వేసే ఈ లేపనంతో మెరు పులీనే ముఖారవిందాన్ని సొంతం చేసుకోవచ్చు.స్క్రబింగ్‌గా. .ముం దుగా రెండు చెంచాల బొప్పాయి గింజలను మిక్సీలో గరుకు మిశ్ర మంగా చేసుకోవాలి.



## టమాటా పొడి ఇలా తయారుచేసుకోండి.. ఏ కూరలో వేసినా టేస్ట్ అదిరిపోతుంది..

**టమాటా పొడి తయారీ విధానం :**
ముందుగా తాజాగా ఉన్న టమాటాలను తీసుకోండి. మరీ పచ్చిగా ఉండకూడదు. అలాగని బాగా పండిపోయిన టమాటాలను ఎంచుకోకండి. మధ్యస్థంగా అంటే కాస్త దోరగా, పండినా మెత్తబడని టమాటాలను తీసుకోండి.టమాటాలను నీళ్లలో వేసి శుభ్రంగా కడిగిన తర్వాత తడిలేకుండా చూసుకోవాలి.శుభ్రమైన బట్టతో ప్రతి టమాటాను జాగ్రత్తగా తుడిచి పొడిగా ఉన్న వస్త్రంపై వేసి తేమ పోయేవరకూ ఆరనివ్వాలి.తడి ఆరిపోయాక టమాటాలను ముక్కలుగా తరిగి ఎండలో ఎండబెట్టాలి. రాత్రవగానే ఇంట్లోనే ఫ్యాన్ గాలికి ఉంచాలి.ఇలా ఈ టమాటా ముక్కలు పూర్తిగా ఒరుగుల్లా ఎండిపోయేవరకూ ఎండలో ఎండబెట్టాలి. టమాటా ముక్కను పట్టుకుని విరిచి చూస్తే మీకే అర్థమవుతుంది.టమాటా ముక్కలు ఎండిపోయాయని నిర్ధారణ అయ్యాక వీటిని మిక్సీ జార్‌లో వేసి మెత్తని పొడిలా అయ్యేవరకూ గ్రైండ్ చేయండి.మిక్సీలో ఉన్న పొడిని ఒక తేమ లేని గాలి చొరబడని గాజు సీసాలోకి తీసుకుని మూత పెట్టండి.కొన్ని నెలలపాటు నిల్వ ఉండగలిగే ఈ టమాటా పొడిని సాధారణ టమాటాల్లాగే అన్ని రకాల వంటకాల్లో ఉపయోగించుకోవచ్చు. టమాటా ధర అధికంగా ఉన్నప్పుడు ఈ పొడి మీకెన్నో విధాలుగా పనికొస్తుంది. ఇంకెందుకాలస్యం వెంటనే మీరు ఈ టమాటా పొడిని ఇంట్లోనే ఈజీగా ప్రిపేర్ చేసుకోండి.

## వేసవిలో నోరూరించే సూపర్ ఫుడ్.. మ్యాంగో శాండ్‌విచ్..

శాండ్‌విచ్ అంటే చాలామందికి చెప్పలేనంత ఇష్టం. ఈజీగా చేసుకుని తినగలిగే టేస్టీ ఫుడ్ ఐటెమ్స్‌లో దీనిదే ముందు వరస. ఎప్పుడూ ఒకేలా కాకుండా ఈ వేసవిలో మ్యాంగోతో శాండ్‌విచ్ ట్రై చేయండి. ఈ తియ్యటి కమ్మటి రుచి అద్భుతంగా ఉంటుంది. వేడి వాతావరణంలో కూల్ కూల్ అనుభూతినిచ్చే మామిడి శాండ్‌విచ్ ఇంట్లోనే ఎలా తయారు చేయాలో తెలుసుకుని ఆస్వాదించండి. వేసవి కాలం రాగానే మనకు మామిడి పండ్లు పుష్కలంగా దొరుకుతాయి. మార్కెట్లో ఎక్కడ చూసినా జ్యూసీ, తియ్యటి మామిడి పండ్లు దర్శనమిస్తాయి. ఈ సీజన్లోనే లభించే మామిడి పండ్లను ఇష్టం కొద్దీ ఎక్కువగా తిన్నా సమస్యలే. అలా కాకుండా మ్యాంగోను వివిధ రూపాల్లో తీసుకుంటే కొత్త రుచితో పాటు కోరినంత తినే అవకాశం దొరుకుతుంది. మండే ఎండల్లో తియ్యటి మామిడి రుచులను ఎల్లవేళలా ఆస్వాదించాలని కోరుకుంటే మీరు మ్యాంగో శాండ్‌విచ్ తప్పక ట్రై చేయాలి. ఈ మామిడి శాండ్‌విచ్ డెజర్ట్ వేసవిలో మిమ్మల్ని చల్లగా చేసి తియ్యటి రుచులు పంచుతుంది. ఫ్రెండ్స్, బంధువులు, అతిథులు ఎవరికైనా దీన్ని వడ్డిస్తే మిమ్మల్ని తప్పకుండా మెచ్చుకుంటారు. మరి, మ్యాంగో శాండ్‌విచ్ సులభంగా ఇంట్లో ఎలా తయారు చేసుకోవచ్చో తెలుసుకుందామా..

**కావాలసిన పదార్థాలు:**
మామిడి ముక్కలు - 10, క్రీమ్/గ్రీక్ పెరుగు - 1 గిన్నె, పొడి చక్కెర - టేబుల్ స్పూన్, మామిడికాయ ప్యూరీ - 1 టేబుల్ స్పూన్, ఏలకుల పొడి - 1/2 స్పూన్

**మ్యాంగో శాండ్‌విచ్ తయారీ విధానం:**
మామిడి శాండ్‌విచ్ తయారు చేయడానికి ముందుగా ఒక గిన్నెలో క్రీమ్/గ్రీక్ పెరుగు, ఏలకుల పొడి, చక్కెర, మామిడి ప్యూరీ వేసి అన్నింటినీ బాగా కలపండి. తర్వాత ఈ మిశ్రమాన్ని చల్లబరచడానికి ఫ్రిజ్‌లో ఉంచండి. అనంతరం బ్రెడ్ ముక్కలను తీసుకొని వాటి గోధుమ రంగు అంచులను కత్తిరించండి. ఫ్రిజ్‌లో పెట్టిన మిశ్రమం చల్లబడిన తర్వాత దాన్ని బ్రెడ్ ముక్కలకు స్పూన్ తో సమానంగా పూయండి. ప్రతి బ్రెడ్ ముక్కపై 4-5 మామిడి ముక్కలను ఉంచండి. వాటిపై ఇతర బ్రెడ్ ముక్కలు ఉంచి శాండ్‌విచ్ లు చేయండి. చివరగా ఈ శాండ్‌విచ్‌లను ఒక గంట పాటు ఫ్రిజ్‌లో ఉంచి చల్లబర్చండి. ఒక గంట ఆగాక తియ్యటి నోరూరించే మ్యాంగో శాండ్‌విచ్‌లు తిని ఎంజాయ్ చేయండి.



## రొమ్ము క్యాన్సర్ బాధితులకి 'తాయ్'

రొమ్ము క్యాన్సర్ మిగతావాటిల్లా కాదు. మహిళల్ని శారీరకంగానే కాదు మానసికంగానూ తీవ్ర కుంగుబాటుకి లోను చేసే మహమ్మారి అది. ముఖ్యంగా క్యాన్సర్ బాధిత రొమ్ముని తొలగించే మాస్టెక్టమీ వాళ్లని తీవ్ర అల్లకల్లోలానికి గురిచేస్తుంది.అందుకే... రొమ్ము క్యాన్సర్ బాధితుల్లో 30 శాతం మందికి తీవ్ర నిద్రలేమి సమస్య ఉంటుందట. ఇది వాళ్ళలో వాపు స్వభావాని న్(ఇన్ఫ్లమేషన్) మరింత పెంచి క్యాన్సర్‌ని తిరగబెడు తుందనీ చెబుతున్నారు శాస్త్రవేత్తలు. ఈ నిద్రలేమి సమస్యకి ఇప్పటిదాకా మానసిక చికిత్స (కాంప్రెహెన్సివ్ బిహేవియర్ థెరపీ- సీబీటీ)ని అందిస్తూ వస్తున్నారు వైద్యులు.తాజాగా- దానికి 'తాయ్ చి' అనే చైనా వ్యాయామాన్ని కూడా జతచేస్తే అద్భుతాలే జరుగుతు న్నాయంటున్నారు అమెరికా లాస్ ఏంజెలస్‌లోని క్యాలిఫోర్నియా యూనివర్సిటీ(యూసీఎల్ఏ) శాస్త్రవే త్తలు. తాయ్ చి... ఓ ధ్యానంలా చిన్నపాటి ఉచ్ఛ్వాసనిశ్వాసాలతో చేతుల్నీ కాళ్ళని లయబద్ధంగా కదిపే ఓ సులువైన వ్యాయామం. యోగాలో ఉన్నపాటి శ్రమ కూడా ఇందులో ఉండదు. అందుకే సుమారు 90 మంది క్యాన్సర్ బాధితులచేత 15 నెలలపాటు ఈ వ్యాయామం చేయించారు. ఆ తర్వాత వాళ్ళని పరిశీలిస్తే ఒక్క నిద్రలేమి సమస్యే కాదు శరీరంలో



ఇన్ఫ్లమేషన్ కూడా తగ్గినట్టు గమనించారు.

## గౌతమి నగర్ లో సెంట్రల్ లైటింగ్ సిస్టం ప్రారంభించిన ఎమ్మెల్యే





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 12 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ 15.00 లక్షల అంచనా వ్యయంతో ఇందిరా నగర్ చౌరస్తా నుండి గౌతమి నగర్ చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ను అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ తో కలిసి రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో %శ్రీ% తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , ముస్తాఫా నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ శివానంద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖాజా జమీల్ అహ్మద్ , ఎ ఇ లు మీర్ , చంద్ర మౌళి , పలువురు నాయకులు , స్థానికులు పాల్గొన్నారు.

## సాగు భూమి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలి

- ఇష్టారీతిన యూరియా విక్రయిస్తే చర్యలు తప్పవు
- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా





జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 12: రైతులకు యూరియా విక్రయించే ముందు సాగు చేస్తున్న భూమి వివరాలను తప్ప నిసరిగా అడిగి తెలుసుకొని, అందుకు అనుగుణంగానే యూరియా ఇవ్వాలని ఇష్టారీతిన యూరియా విక్రయిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పర్టిలైజర్ పాపు యాజమానులను హెచ్చరించారు. మండల కేంద్రంలోని పర్టిలైజర్ షాపులను కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా షాపుల ఎదుట ఏర్పాటు చేసినబోర్డులను పరిశీలిస్తూ దానిపై ఉన్న వివరాలను షాపు రిజిస్టర్ లో నమోదైన విక్రయ వివరాలను సరిపోల్చి చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల విక్రయాలలో రైతు పేరు, సెల్ నెంబరు గ్రామం, మండలం, సాగు భూమి వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని షాపు యాజమానులకు సూచించారు. పర్టిలైజర్ విక్రయాలు

క్రమబద్ధంగా జరిగేటట్లు, విక్రయాలపై వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిణి అంబికా సోని, ఏడిఏ వసంత సుగుణ. ఎవో కె.శ్రీనివాస్ రెడ్డి, ఏ ఈ ఓ కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా రావికంటి వరప్రసాద్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్ టి పి సి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా రావికంటి వరప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 17న జరిగే ఎన్నికలకు గాను నామినేషన్ల గడువు పూర్తయిన తర్వాత ఒకే ఒక నామినేషన్ దాఖలు కావడంతో రావికంటి వరప్రసాద్ పోటీ లేకుండా ఎన్నికయ్యారు. మిగతా కార్యవర్గాన్ని త్వరలో ప్రకటిస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు

# భవిష్యత్తు తరాలకు రామగుండం బంగారు బాట





**.... రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ భవిష్యత్ తరాలకు రామగుండం నగర%శీ% బంగారు బాట అవుతుందని స్థానిక శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ 10.00 లక్షల అంచనా వ్యయంతో సప్తగిరి కాలనీ లో , రూ 12.00 లక్షల అంచనా వ్యయంతో ఖాజీపల్లి లో నిర్మాణం చేపట్టనున్న సి సి రోడ్డు, యు జి డి నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె, అరుణ శ్రీ తో కలిసి మంగళ వారం ఆయన భూమి పూజ చేశారు . ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నగరంలో గణనీయమైన మార్పు కనిపిస్తుందని అన్నారు. నగరంలో అన్ని కాలనీలలో రోడ్లు , డ్రై నేజీలు , మంచినీరు , వీధి దీపాలు సౌకర్యం అందుబాటులోకి తీసుకువస్తున్నామని అన్నారు. అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు . గతంలో సప్తగిరి కాలనీ వరద మయమైనప్పుడు ఇచ్చిన హామీ మేరకు గెలిచిన వెంటనే వరద నీటి కాలువ తో పాటు రోడ్డు సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు . సప్తగిరి కాలనీకి కి ఇక వరద ముప్పు ఉండదని అన్నారు. భూములు తీసుకున్న ఎన్ టి పి సి సంస్థ తో పాటు గత పాలకుల నిర్లక్ష్యానికి గురయిన ఖాజిపల్లి ని ఇప్పుడు అభివృద్ధి పథం లోకి తీసుకువచ్చామని అన్నారు. చీకట్లో మగ్గుతున్న ఈ ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్ , వీధి దీపాల ను ఏర్పాటు చేసి కొత్త వెలుగులు తీసుకువచ్చామని అన్నారు. అభివృద్ధి పనులన్నీ అధికారుల పర్యవేక్షణలో నాణ్యతగా జరుగుతున్నాయని అన్నారు. అందంగా తీర్చిదిద్దుతున్న ఈ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలు కూడా సహకరించి చెత్త బయట వేయకుండా మున్సిపల్ వాహనానికి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ ముస్తాఫా , కొలిపాక సుజాత, నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ శివానంద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖాజా జమీల్ అహ్మద్ , ఎ ఇ లు మీర్ , చంద్ర మౌళి , పలువురు నాయకులు , స్థానికులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కూడా సభ్యత్వ వెరిఫికేషన్ ద్వారానే గుర్తింపు ఇవ్వాలి



**కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు ఇవ్వాలి ....బి ఎం ఎస్ జాతీయ నేత**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ గోదావరిఖని,చౌరస్తాలో మంగళవారం రాత్రి బహిరంగ సభ" యాదగిరి సత్తయ్య అధ్యక్షులు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్త కాపు లక్ష్మారెడ్డి , బి ఎం ఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ పాల్గొని మాట్లాడుతూలి దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమ, సింగరేణి పరిశ్రమ పరిరక్షణ కార్మిక హక్కుల సంరక్షణ కొరకు దీర్ఘకాలిక ఆందోళన కార్యక్రమాలు జూలై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు దేశవ్యాప్త ఆందోళనలు ప్రజా ఉద్యమాలు చేస్తూ కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులను ప్రభావిత గ్రామాల ప్రజలను చైతన్య పరుస్తూ దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గని సింగరేణి పరిశ్రమ సమస్యలను పరిష్కారం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు.దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలలో సభ్యత్వ వెరిఫికేషన్ ఆధారముగా నడుస్తున్న పద్ధతిని సింగరేణిలో అమలు చేయాలని ప్రజాస్వామ్య పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేసినారు, మైండ్స్ మినరల్స్ డెవలప్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ 2015 ప్రకారము వేలంపాట ద్వారా నూతన బొగ్గు గనులను సాధించుటకు రాష్ట్ర ప్రభుత్వము సింగరేణి యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు, కోల్ ఇండియా మాదిరిగా అలవెన్స్ లపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంటు చెల్లించాలని డిమాండ్ చేసినారు, సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం ఉండరాదని పారిశ్రామిక చట్టాల వివాదం ప్రకారం కార్మిక సంఘాల ప్రాతినిధ్యం కొనసాగించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు,

రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు రూ.39,669 కోట్లు వెంటనే సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించినారు, కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి సంస్థలు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసినారు పాల్గొన్న మండల రమాకాంత్, పులి రాజారెడ్డి,యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి, పొన్నమనేని వేణుగోపాలరావు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి, మాదాసి రవీందర్, ఆకుల హరిణ్, కర్రావుల మహేష్, సాయవేణి సతీష్, వడ్డేపల్లి కుమారస్వామి, గట్టు శ్రీనివాస్, రౌతు రమేష్, పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, పోరండ్ల వెంకటేశం, సల్వాజ్ మనోహర్రావు, నిరంజన్, కే రమేష్, వేణు కుమ్మరి నాగేష్, తదితరులు పాల్గొన్నారు



# భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి

**భారీ వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు పాటించండి**

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) ఆగస్టు 12:జిల్లాలో నిన్నటి నుండి కొనసాగుతున్న భారీ వర్షాల నేపథ్యంలో... ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.



భారీ వర్షాల వల్ల వాగులు పొంగి వరదలు, శిథిలావస్థలో ఉన్న ఇల్లు కూలిపోవడం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్కు 9052308621న సమాచారం అందించాలని తెలిపారు.

నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సమస్యలు ఉంటే తక్షణమే తెలియజేసి అధికారులు సహకారం తీసుకోవాలని సూచించారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి...



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) ఆగస్టు 12:

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో ఆసక్తి కనబరుస్తూ రాణించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మండలంలోని ఖిలాషాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. స్టోర్ రూంలో నిల్వ చేసిన కోడి గ్రుడ్లు, కూరగాయలతో పాటు వంట గదిని పరిశీలించారు. వంట గదిని ఎల్లవేళల శుభ్రంగా ఉంచాలని నిర్వాకులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం ఎన్ని గంటలకు నిద్ర లేస్తారని. స్పోర్ట్స్ పీరియడ్ ఎప్పుడని ప్రశ్నించారు. ఆటలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, తద్వారా ఆలోచన శక్తి పెరుగుతుందని అన్నారు. కార్య క్రమంలో తహసీల్దార్ పణికిషోర్, ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, స్పెషల్ ఆఫీసర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం ప్రధాన రోడ్డుపై రైతుల ధర్నా




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -12(అక్షరం న్యూస్ రైతులకు సరిపడినంత యూరియా అందజేయాలని కోరుతూ మంగళవారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక సాకాలి ఐలమ్మ విగ్రహం వద్ద రహదారిపై రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తాము యూరియా బస్తాల కోసం తిరుగుతున్నా యూరియా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా బస్తాల కోసం సొసైటీకి గోదాం వద్దకు వచ్చిన రైతులకు, కొందరికి మాత్రమే యూరియా బస్తాలు దొరికాయి.అని, గ్రోమోర్ లో ఉన్న యూరియా ఇవ్వడం లేదని రైతులకు సరిపడినంత యూరియా బస్తాలను తెప్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ ధర్నా కు బీ ఆర్ ఎస్ నాయకులు మెంగని మనోహర్, శీలం స్వామిలు, బీజేపీ నాయకులు చిట్నే ని శ్రీనివాస్ రావు మద్దతు గా ధర్నా కార్యక్రమం లో పాల్గొన్నారు. స్థానిక వ్యవసాయ అధికారి ధర్నా చేపట్టి రెండు గంటల వరకు రాలేదని రైతులు అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత నెల రోజులుగా యూరియా కొరతతో రైతులు రేయనక, పగలనక యూరియా కోసం దుకాణాలు సోసైటీ ల చుట్టూ తిరుగుతున్నా , రాష్ట్ర ప్రభుత్వాము యూరియా కొరతను తీర్చలేకపోతున్నాయన్నారువెంటనే ప్రభుత్వం రైతులకు సరిపడే యూరియా ఎరువులను సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చాలాసేపు ధర్నా చేయడంతో వాహనాలు రాకపోకలు సంభవించడం వల్ల పోలీసులు ధర్నా స్థలానికి చేరుకున్నారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందేలా చూస్తామని రెవిన్యూ ఇన్స్పెక్టర్, రఘు తన ఫోన్ లో స్థానిక తహసీల్దార్ రైతుల తో మాట్లాడి యూరియా కొరత లేకుండా చూస్తామని హామీ ఇవ్వడం తో ధర్నా విరమించారు.



# యూరియా కోసం తప్పని తిప్పలు..

- ఒక్కొక్కరికి రెండు బస్తాల యూరియా
- వర్షాన్ని సైతం లెక్కచేయని రైతులు
- ఉదయం నుంచి యూరియా బస్తాలు కోసం పడిగాపులు
- యూరియా కొరత లేదు, రైతులు ఆందోళన చెందకండి
- మండల వ్యవసాయ అధికారిని రమ్యశ్రీ



కరీంనగర్, చిగురుమామిడి ఆగష్టు 12 (అక్షరం న్యూస్) యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో యూరియా అవసరం పెరిగింది.చిగురుమామిడి మండలం కేంద్రంలో,ఇందుర్తి గ్రామంలో సోమవారం ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం వద్ద రైతులు, ఉదయం నుండే కేంద్రల వద్ద బారులు తీరారు. తక్కువ గా యురియా230 బస్తాలు అందుబాటులో ఉండగా రైతులకు,పరిమితంగానే యూరియా ఇవ్వడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్ది సేపటికి మరొక లారీ లోడు 450 యూరియా బస్తాలు, రావడం తో రైతు కు అందరికీ వచ్చేట్టుగా, ఒక్క రైతు కి 2బస్తాల చొప్పున విప్వడం జరిగింది. రైతులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, క్యూ లైన్ లో నిరీక్షించక,మాత్రం తప్పలేదు. పంటలకు సరిపడా యూరియా తెప్పించడంలో అధికారులు విఫలమయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరత పై మండల వ్యవసాయ అధికారి రమ్య శ్రీ నీ వివరణ కోరగా ,చిగురుమామిడి మండల రైతులకు అవసరమైన యూరియ అందుబాటులో ఉండేలా ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో మండలంలోని ప్యాక్స్, డీసీఎంఎస్, ప్రైవేట్ డీలర్లు, మాక్స్ మరియు ఎఫ్‌సీఓలు వంటి అన్ని అధికృత పంపిణీ కేంద్రాలకు సరఫరా సాగుతోంది. కావున సోషల్ మీడియా లో వచ్చే వార్తలు చూసి రైతులు ఆందోళన చెందవద్దునీ,రైతులు భయంతో క్యూ కట్టాల్సిన అవసరం లేదనీ,భవిష్యత్‌లో కొరత వస్తుందని తప్పుగా అంచనా వేసి అవసరానికి మించి యూరియా కొనుగోలు చేసి నిల్వ పెట్టుకోవడం వల్ల కొంత ఇబ్బంది కలుగుతుందని,మండలానికి గత ఏడాది వానాకాలం మొత్తం లో జరిగిన సరఫరా కన్నా ఇప్పటికే ఎక్కువ సరఫరా జరిగింది.ప్రభుత్వం యూరియా నిల్వలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, సరఫరాలో ముఖ్యంగా మన మండలానికి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటోంది. అందుచేత, రైతులు తమ పంటల అవసరాన్ని బట్టి మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని , మండల వ్యవసాయ అధికారి తెలిపారు.



## జిసిసి కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన చైర్మన్

- విధులలో అలసత్వం వహిస్తే ఎంతటి వారైనా సహించేది లేదు...
- గిరిజనుల అభివృద్ధికి, అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- తెలంగాణ రాష్ట్ర జిసిసి చైర్మన్ కోట్నాక్ తిరుపతి...



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 12 /అక్షరం న్యూస్ : పట్టణంలోని జిసిసి కార్యాలయం, జిసిసి స్టాక్ నిల్వచేసే గోడౌన్ లను తెలంగాణ రాష్ట్ర జిసిసి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక్ తిరుపతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో జిసిసి కార్యాలయం అనేది పక్షపాతం లేకుండా పని చేయాలని ఎటువంటి అవకతవకలు, జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు చూసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం నుంచి గిరిజన సహకార సంస్థకు ఎంత స్టాక్ వచ్చింది, అది ఎంత సప్లై చేశారనే విషయంలో అధికారులు స్పష్టంగా ఉండాలని, రికార్డులన్నీ కరెక్ట్ గా మెయింటెనెన్స్ చేయాలన్నారు. జిసిసి కార్యాలయంలోని ఆయన రికార్డులను పరిశీలించారు. భద్రాచలం జిసిసి ఆధ్వర్యంలో నడుపుతున్న పెట్రోల్ బంకుల నుంచి వచ్చే ఆదాయం కానీ, జిసిసికి వచ్చిన ఆదాయ, వ్యయాలలో అవకతవకలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజన సహకార



సంస్థను భ్రష్టు పట్టించారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో గిరిజన సహకార సంస్థకు ఏది అవసరమైన చేస్తున్నారని, జిసిసి లో పనిచేసే ఉద్యోగులకు సరైన టైంలో జీతాలు అందిస్తున్నామని ఆయన హర్షం వ్యక్తం చేశారు, జిసిసి లో పనిచేసే ప్రతి ఒక్క అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి పనిచేయాలని గిరిజన ప్రజల అభ్యున్నత కోసం ప్రభుత్వం ప్రజలకు సరఫరా చేసే సరుకుల విషయంలో, ప్రభుత్వ పథకాల విషయంలో సక్రమంగా అర్హులకు అందే విధంగా కృషి చేయాలన్నారు. పనిలో అలసత్వం వహిస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## నాలుగు బంగారు పతకాలు సాధించిన సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడుని అభినందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 12 /అక్షరం న్యూస్ : కేరళ రాష్ట్రంలో ఆగస్టు 2 నుంచి 7 వరకు జరిగిన జాతీయస్థాయి మాస్టర్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో నాలుగు బంగారు పతకాలు సాధించిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావు ను భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 73 సంవత్సరాల వయస్సు మాత్రమే కాకుండా బైపాస్ సర్జరీ అయినప్పటికీ లెక్కచేయకుండా సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి మరియు ఇంటెన్సివ్ ట్రైనర్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ల కఠోర శిక్షణలో ఆరు నెలల అనతి కాలంలోనే జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో నాలుగు బంగారు పతకాలు సాధించి అక్టోబర్ నెలలో సౌత్ ఆఫ్రికా లో జరిగే ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు అర్హత సాధించడం జరిగింది. అంతేకాకుండా పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా చరిత్రలో ఒక బైపాస్ సర్జరీ జరిగిన వ్యక్తి జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ లో బంగారు పతకాలు సాధించిన దాఖలాలు లేవు. ఇది ఒక మెడికల్ మిరాకిల్ అని ఈ సందర్భంగా తెలియజేసి ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరకు తీసుకెళ్తానని చెప్పడం జరిగింది. అంతేకాకుండా గెలుపొందిన డివి శంకరరావును మాత్రమే కాకుండా, జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని, మరో ఇంటెన్సివ్ ట్రైలర్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి, ఎండి నవాబ్ రసమళ్ళ రాము, మరియు మహిళా కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## కనీస వేతనాలు ఇవ్వాలని లేబర్ ఆఫీస్ నందు సిఐటియు వినతి పత్రం



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 12 /అక్షరం న్యూస్ : కనీస వేతనం అమలు చేయాలని భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో శానిటేషన్ సిబ్బందికి ప్రతినెల క్రమం తప్పకుండా జీతాలు ఇవ్వాలని, ప్రభుత్వ జీవో ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ స్థానిక లేబర్ ఆఫీసులో రికార్డ్ అసిస్టెంట్ జానీ మియా కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు చేయాలని కార్మికుల సమస్యలను వినతి పత్రం ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, హాస్పిటల్ శానిటేషన్ సిబ్బంది నాయకురాలు యు రమ, ఎలక్ట్రికల్ యూనియన్ బాధ్యులు అన్నం లక్ష్మీనారాయణ, మమత, సరిత, రమేష్, రవి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## జగదీష్ కాలనీ శివారు ఎల్బీజీ నగర్ లో మంచినీటి సమస్య పరిష్కరించండి

**గ్రామపంచాయతీ ఈవో కు సిపిఎం వినతి.**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 12 /అక్షరం న్యూస్ : పట్టణంలోని జగదీష్ కాలనీ శివారు ఎల్ బి జి నగర్ కాలనీలో మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ వార్డు కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈ.వో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించడం జరిగింది. వినతి పత్రం స్వీకరించిన ఈ.వో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ గత పది నెలలుగా జగదీష్ కాలనీ శివారు ఎల్. బి. జి నగర్ లో మంచినీరు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సమస్య పరిష్కరించాలని కోరారు. గత పది నెలల క్రితం గ్రామపంచాయతీ డిపార్ట్మెంట్ వారు డ్రైనేజీ నిర్మాణం సందర్భంగా మంచినీరు పైపులను తొలగించారని నాటి నుండి నేటి వరకు స్కీము వాటర్, మిషన్ భగీరథ గోదావరి నీళ్లు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిర్మించిన డ్రైనేజీ పై పెద్ద సైజు బిల్లలు వేశారని దానికి సమానంగా సి సి రోడ్డు పోస్తామని చెప్పి నేటికీ పోయకపోవడంతో అంబులెన్సులు, ఆటోలు రాక ఇబ్బంది పడుతున్నారని తక్షణం సీసీ రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు అంబోజీ రత్నం,పార్టీ సభ్యులు బుయ్యని సౌభాగ్యం, స్థానికులు మారెళ్ళ అనసూర్య, బయ్యర్ల వెంకటరమణ, ఝాన్సీ, ఏనిక శిరీష, కాటిబోయిన భవాని ఏనిక రాణి బి రమణ, చంద్రమ్మ, తిరుపతమ్మ, జానకి సమ్మక్క తదితరులు పాల్గొన్నారు..

## మల్లన్న 4 నెలల హుండీ ఆదాయం 32 లక్షల పైచిలుకు..





ఓదెల/ పెద్దపల్లి ఆగస్ట్ 12 (అక్షరం న్యూస్) ఓదెల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామివారి హుండీల కానుకలను లెక్కించారు ఈ కార్యక్రమంలో శ్రీవల్లి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు ఆలయ కార్యనిర్వహ పర్యవేక్షణ అధికారి టి సత్యనారాయణ ఆధ్వర్యంలో హుండీలు లెక్కించారు ఏప్రిల్ నెల నుండి ఇప్పటివరకు కేవలం నాలుగు నెలల ఆదాయం 32.25.578 లక్షల ఆదాయం వచ్చిందని అదేవిధంగా హుండీలో ఎలాంటి మిశ్రమ కానుకలు రాలేదని పర్యవేక్షణ అధికారి సత్యనారాయణ తెలిపారు తెలిపారు ఈ కార్యక్రమంలో అర్చకులు ఆలయ సిబ్బంది బ్యాంకు ఉద్యోగులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## సంఘాలను బలోపేతం చేయాలి శిక్షణ కార్యక్రమంలో ఏపీఎం





ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 12 (అక్షరం న్యూస్) గ్రామాలలో సంఘాలను బలోపేతం చేసి ప్రతి ఒక్కరు సంఘాల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీఎం సంపత్ అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలం లోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ డి ఆర్ డి ఏ మల్లికార్జున మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏపీఎం సంపత్ మాట్లాడుతూ గ్రామాలలో సంఘాలలో లేకుండా ఉన్నటువంటి మహిళలను, వికలాంగులను, వృద్ధులను, కిశోర బాలికలను సంఘాలలో చేర్పించుటకు మండలంలోని అన్ని గ్రామ సమైక్యల పాలకవర్గ సభ్యులకు మరియు వివోఏలకు ఆదేశించారు అదేవిధంగా నూతనంగా వృద్ధ సంఘాలను వికలాంగుల సంఘాలను ఏర్పాటు చేయడం వల్ల వాళ్లకు కూడా పొదుపు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు దీనిద్వారా ప్రతి ఒక్కరికి సంఘం యొక్క స్థితిగతులు వారి యొక్క లాభాలు వారి కావాల్సినటువంటి ఉపాధి ఇందులోని లభిస్తుందని అదేవిధంగా ప్రతి సభ్యునికి చేయూత కలిగిస్తుందని తెలిపారు కార్యక్రమంలో ఏపిఎం సంపత్, సీసీ లు మారెళ్ళ శ్రీనివాస్ పాలితం మల్లయ్య, కొమురయ్య విజయ రాజకుమారి, భవాని,రాము మండల సమైక్య అధ్యక్షులు స్వప్న రెడ్డి కార్యదర్శి పోలోజు అనుష కోశాధికారి జంగా అనూష లతో పాటు గ్రామ సమాఖ్య ఓబీలు మరియు వివోఏ లు హాజరు కావడం జరిగింది.

## కాంటాక్ట్ వైద్యాధికారులకు ఇండక్షన్ శిక్షణ



పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 12 అక్షరం న్యూస్

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ లో నూతనంగా కాంట్రాక్ట్ పద్ధతిన నియమింపబడిన వైద్యాధికారులకు ఇండక్షన్ శిక్షణ కార్యక్రమం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరం నందు నిర్వహించమని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో వారి ఉద్యోగము యొక్క విధి విధానాలు మరియు ఆరోగ్య సేవలు అందించే విధానాలను తెలియజేశారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమము, జాతీయ కుష్ఠ వ్యాది నిర్మూలన, హెచ్.ఐ.వి., తెలంగాణ హబ్ డయాగ్నోస్టిక్స్, మాతా, శిశు ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకా కార్యక్రమము, జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమము మరియు జాతీయ అసంక్రామిత వ్యాదుల నియంత్రణ కార్యక్రమము లు వారికి వివరించి వాటిని ఎలా వారి పరిధిలో అమలుపరచాలి అనే వాటి పైన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమములో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ వి. వాణిశ్రీ, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి. కిరణ్ కుమార్ మరియు నూతనంగా నియమించబడిన వైద్యాధికారులు పాల్గొన్నారు.

# పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ఓ గుంటనక్క !

న్యూఢిల్లీ,ఆగస్ట్12 అక్షరం న్యూస్)

పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ మరోమారు ప్రేలారు. మొననటి ఆపరేషన్ సింధూర్‌తో బుద్ధి రానట్టుగా ఉంది. భారత్ చేసిన తప్పు ఏంటంటే పక్కలో బల్లెంలా ఉన్న పాక్‌ను నమ్మడమే. కాల్పుల విరమణను నోటిమాటగా నమ్మి విరమించుకోవడం తప్పు. ఇకపోతే భారతదేశ విభజనతో పాకిస్థాన్ ఏర్పడిందన్న కనీస జ్ఞానం లేని పాలకులు ఇప్పుడు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. అమెరికా ద్గ్గరకు తీసే కొద్దీ పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ నెచ్చిపోయి మాట్లాడుతున్నారు. అమెరికాను ఉగ్రవాదులు వెంటాడి ట్విన్ టవర్స్‌ను కూల్చి విషయం మర్చి పోయిన ట్రంప్ భారత్‌ను వ్యతిరేకించే క్రమంలో పాక్‌ను మళ్లీ చేరదీస్తు న్నాడు. పాక్ పన్నాగాలు తెలిసీ మనం మొన్నటి ఆపరేషన్ సిందూర్ సమయంలో అనవసరంగా తొందర పడ్డామా అన్నది ఆలోచించాలి. మునీర్ లాంటి గుంటనక్కలను ఇంకా నమ్మకుండా జాగ్రత్త పడాలి. ఇకపోతే స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోబోతున్న తరుణంలో భారత స్వాత్ర్య ఉద్యమ చరిత్ర గురించి ప్రజలు తెలుసుకోవాలి. బ్రిటిషర్ల దమనకాండ కన్నా విభజన వల్ల జరిగిన రక్తపాతమే అధికం. దాదాపు పదిలక్షల మంది ఊచకోతకు గురయ్యారంటే ఆ రక్తపాతం ఎంతగా పారిందో నేటితరం తెలుసుకోవాలి. విభజన గాయాలను అధ్యయనం చేయాలి. బ్రిటిష్ వారు పోతూపోతూ దేశాన్ని మతప్రాతిపదకన విభజించే చిచ్చు పెట్టారు. ఇందుకు గాంధీ, నెహ్రూ,జిన్నాల పాత్రను కాదనలేం. ఒక్కటిగా ఉన్న భారతావనిని ముక్కలు చేద్దామ్న ప్రతిపాదనను ఆనాడు గాంధీ,నెహ్రూలు పట్టించుకోలేకపోయారు. బ్రిటిష్ వారు పాలించడం వల్ల కలిగిన నష్టం కంటే విభజించడం వల్ల కలిగిన నష్టం పూడ్చుకోలేకుండా పోయింది. పాక్ ఇప్పుడు పక్కలో బల్లెంలా ఉగ్రవాదంతో భారత్‌తో చెలగాటమాడుతోంది. విభజనను ఆపడానికి నాటి నాయకులకు శక్తి లేకుండా ..స్వాతంత్ర్యంతో ముడిపెట్టి చేతులు కట్టేశారు. ఓ రకంగా ఈ నష్టం భూమ్యా కాశాలు ఉన్నంత వరకు తీరవనే చెప్పాలి. మతతత్వం సమాజాన్ని కార్చిచ్చులా భస్మీపటలం చేస్తుందని ఆనాటి విభజన రుజువు చేసింది. నేటికీ అది రావణకాష్టంలా రగులూతనే ఉంది. అందుకు ఇటీవలి పహల్గమ్ వరకు ఎన్నో రక్తపాతాలను చూఉశాం. విద్వేషం, విధ్వంసాలతో కూడా విభజన సాగింది. భరత మాత నుదిటిపై నేటికీ ఆ రక్తపు చారికలు ఇంకా వరదలా కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి మహా భయంకరమైన విధ్వంసం, విషాదం మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు చోటు చేసుకొంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంబరం కంటే దేశ విభజన కారణంగా జరిగిన రక్తతర్పణమే భయంకర విషాదంగా మారింది. లక్షలాది అమాయకులు ఊచకోతలకు గురయ్యారు. వేలాదిమంది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. ఆస్తులు లూటీ అయ్యాయి. స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకోబోతున్నవేళ దేశం మరోమారు నాటి విభజన రక్తపాతాన్ని గుర్తు చేసుకోవాలి. మతతత్వం మనుషులను ఎంత భయంకరంగా విభజిస్తుందో అన్నది మరువలేని గాయంగా మిగిలింది. అన్నదమ్ముల్లా ఉన్న హిందూముస్లింలను మతం పేరుతో బ్రిటిషర్లు విభజించి పాలించారు. ఇదే మీ దేశం అంటూ గీతగీసి వెళ్లారు. జాతీయోద్యమం కులమతాలకు అతీతంగా ప్రజలను ఏకం చేస్తుంటే కొందరు రాజకీయనేతలు స్వార్ధ ప్రయోజనాలను ఆశించిన మతతత్వం రాజేసారు. 1937 నాటికి అది మరింత తీవ్రస్థాయి దాల్చింది. జిన్నా ద్విజాతి సిద్దాంతాన్ని ముందుకు తెచ్చాడు. ఈ దేశంలో ఇతర మతాలను అణచివేసి హిందూరాజ్యం స్థాపించాలని కాంగ్రెస్ ప్రయత్ని స్తోందని జిన్నా రెచ్చగొట్టుడు ప్రసంగాలు మొదలెట్టాడు. గాంధీ మీద తీవ్ర విమర్శలు చేశాడు. దీంతో సొంత గడ్డ మీద హిందువులంతా బానిసలయ్యారు. విభజిత పాక్ భూభాగం నుంచి గుట్టలుగా శవాలు ఢిల్లీకి వచ్చాయి. అక్కడి హిందువులను ఊచకోత కోశారు. ఊచకోతలు తప్పించుకుని మిగిలిపోయిన వారు పాక్‌లో బలవంతంగా ముస్లింలుగా మారాల్సి వచ్చింది. బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లాంలోకి మార్చారు. ఇది మన స్వాతంత్ర్య చరిత్రలో మిగిలిన విషాదం. భారత జతీయోద్యమంలో లక్షలాది హిందూ ముస్లిం ప్రజలు భుజం భుజం కలుపుకొని కదన రంగంలో పోరాడితే... జిన్నా విద్వేషాగ్నిని రగిలించే ప్రయత్నాలకు బ్రిటిషర్లు ఆజ్యం పోశారు. మతాలకు అతీతంగా అనేకమంది నాయకులు స్వరాజ్యం కోసం పోరాడుతుండగానే ముస్లిం లీగ్ చాపకింద నీరులాగ మతతత్వాన్ని విస్తరింపచేసింది. 1947 నాటికి అది పతాకస్థాయికి చేరింది. పోతూ పోతూ బ్రిటీషు వాళ్లు మన దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చటానికి, ఇంకా అనేక కార్చిచ్చులు రగిలించటానికి కారణమైంది. మరోపక్క కాంగ్రెస్‌లో అధికారం కోసం జరిగిన ముఠా తగాదాలు కూడా దీనిని చిన్నదిగా చేశాయి. తూర్పు బెంగాల్లో మైనార్టీలుగా ఉన్న హిందువుల మీద దాడులు జరిగాయి. ఒకదానికి ఒకటి ప్రతీకారంగా మతతత్వవాదులు ప్రజలను రెచ్చ గొట్టారు. హిందూ - ముస్లిం విబేధాలు దారుణ మారణ కాండకు దారి తీసినా



పెద్దా పట్టించుకోలేదు. ఇండియా వైస్రాయి మౌంట్ బాటన్ ... ఏప్రిల్‌లో రాజకీయ పక్షాలతో చర్చలు జరిపాడు. తరువాత 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి దేశ విభజన, స్వాతంత్ర్య ప్రకటన చేశాడు. ముస్లింలీగ్ ప్రేరేపించిన మతతత్వం విజృంభించి, దేశం రెండుగా విడిపోయింది. ఇలా స్వాతంత్ర్య ఉత్సాహం ఉవ్వెత్తున లేవాల్సిన 1947 ఆగస్టు 15.. మతకలహాల నీడతో అంధకారమై పోయింది. మత ప్రతిపాదికన ప్రజలు తమ తమ ఇళ్లను, ఆస్తులను వదిలి వెళ్లిపోవాల్సి వచ్చింది. అదే సందర్భంలో పిచ్చెక్కిన మతోన్మాదం దాడులకు, దౌర్జన్యాలకు బరి తెగించింది. హత్యలూ, అత్యాచారాలూ, అత్యంత అమానవీయ సంఘటన లూ చోటు చేసుకున్నాయి. రైళ్లు రక్తసిక్త మృతదేహాలతో, అగమ్యగోచర విషాద వదనాలతో ప్రయాణించాయి. వేలాది మంది ప్రజలు తమ ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తమదైన నేలను వదిలి, తమది కాని గడ్డ మీదికి కేవలం మతం ప్రతిపాదికన కాందిశీకులుగా తరలిపోవాల్సి వచ్చింది. మధ్యలోనే ఎంతో మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. మహిళలను ఎవరె-వరో బలవంతంగా లాక్కెళ్లిపోయి, అత్యాచారాలకు పాల్పడ్డారు. వేలాదిమంది బాలబాలికలు తమ తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి, అనాథలై పోయారు. ప్రజలకు అవసరమూ, ఆమోదమూ లేని దేశ విభజన సృష్టించిన ఇలాంటి విషాద, విచారకర దృశ్యాలెన్నో ఇప్పటికీ కళ్లముందు కదలాడుతున్నాయి. ఇవన్నీ తెలుసుకోవాలి. దాదాపు 2 శతాబ్దాలు ఏండ్లు భారత్‌ను ఏలిన ఆంగ్లేయులు వెళ్లిపోతూ భారత ఉపఖండంలో పెట్టిన విభజన చిచ్చు నేటికీ దాయాది దేశాల మధ్య రగులుతూనే ఉన్నది. దేశ విభజనతో సుమారు 1.5 కోట్ల మంది పౌరులు నిరాశ్రయులయ్యారు. దాదాపు పది లక్షల మందిని బలితీసుకున్న విభజన గీత నేటికీ రక్తమోడుతూనే ఉన్నది. భారతదేశం నుంచి 60 లక్షల మంది పాకిస్థాన్‌కు తరలిపోతే.. పాకిస్థాన్ నుంచి 40 లక్షల మందికి పైగా భారతదేశానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణల్లో రెండు లక్షల నుంచి 20 లక్షల మంది వరకు మరణించారని చరిత్ర చెబుతోంది. చట్టాన్ని అమలు చేసే వారు లేక మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయి. విభజిత పాక్, బంగ్లాలో ఇంకా ఛాందసవాద మతోన్మాదుల విజృంభణ కారణంగా అక్కడి మైనార్టీ హిందువులు విధిలేక మతం మారడమో, హత్యలకు గురికావడమో జరుగు తూనే ఉంది. చరిత్ర తెలియని మునీర్ లాంటి మూర్ఖులు భారత్ గురించి ప్రేలుతుంటే చూస్తూ ఊరుకోవడం సరికాదు. సరైన సమయంలో గట్టిగా బుద్ధి చెప్పాల్సిందే.


# విభజనతో పాటే కాశ్మీర్ చిచ్చు

**నాటి పాలకుల దృష్టి లోపం**

**సమర్థ నాయకత్వ లోపంతో సమస్యలు**

న్యూఢిల్లీ,ఆగస్ట్12అక్షరం న్యూస్

బ్రిటిష్ పాలకులు దేశాన్ని విభజించడమే కాకుండా.. అనేక మెలికలు పెట్టి వెళ్లారు. అలాంటి దాంట్లో కాశ్మీర్ సమస్య ఒకటి. నేటికీ అది రావణకాష్టంగా మారడానికి కారణం వారి కుత్సిత రాజకీయ తంత్రమే. వెళుతూవెళుతూ సంస్థానాలను వారి స్వేఛ్చకు వదిలేసి వెళ్లారు. ఇదే క్రమంలో భారత్ ఆశ్రయం పొంది భారత్‌లో విలీనం కావడానికి కాశ్మీర్ రాజు హరిసింగ్ చేసిన ప్రయత్నాల ను విభజిత పాక్ అడ్డుకుంది. కొంత భాగాన్ని ఆక్రమించడంతో దిక్కులేని స్థితిలో కాశ్మీర్ రాజు భారత్ ఆశ్రయం పొందాడు. అయితే ఆనాటి ప్రధాని నెహ్రూ తాత్సారం, ఉదాసీనత కారణంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య అలాగే ఉండిపోయింది. అలాగే 370 ఆర్టికల్‌తో కొత్త చిచ్చును కూడా నెహ్రూ రాజేశారు.



తొలుత కశ్మీర్ రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉంటానని చేసి, పాకిస్థాన్‌తో మమేకం అయ్యేందుకు ప్రయత్నించారు. కానీ వెంటనే తమతో మమేకం కాకపోవడంతో పాకిస్థాన్‌లోని ప్రభుత్వం ఆక్రమిత కశ్మీర్ భాగంలోని గిరిజనులను ఉసిగొలిపితే కశ్మీర్ రాజు హరిసింగ్.. నాటి నెహ్రూ ప్రభుత్వాన్ని శరణు కోరారు. తర్వాత కశ్మీర్ కూడా భారతదేశంలో భూభాగమైనా.. ఆక్రమిత కాశ్మీర్ సమస్యనేటికీ తెగడంలేదు. కాశ్మీర్ రాజు ఒప్పందం మేరకు కాశ్మీర్ యావత్తూ భారత్ భూభాగంగా ఉండాలి. కానీ పాక్ పాలకు తీరు, నాటి భారత్ పాలకుల ముందు చూపు లేకపోవడం కారణంగా నేటికి దానిని రావణ కాష్టంగా మార్చేశాయి. మిలిటెంట్ల చొరబాట్లు, పాక్ సైన్యం అకారణంగా కాల్పులు జరుపడం నిత్యకృత్యంగా మారింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారి తీసింది. మత ఘర్షణల నివారణకే దేశ విభజన వందేండ్ల పోరాటం తర్వాత భారత్ 1947లో వలస పాలకుల నుంచి విముక్తి పొందింది. బ్రిటన్ పార్లమెంట్ స్థానంలో భారత స్వాతంత్ర్య చట్టం అమలులోకి వచ్చింది. ఆగస్టు 15వ తేదీ నుంచి బ్రిటీషువారి పాలన ముగుస్తుందని ఆ చట్టం నిర్దేశించింది. అలాగే దేశాన్ని రెండు సార్వభౌమ దేశాలైన ఐక్య భారత్, అధినివేశ పాకిస్థాన్‌గా విభజించాలని సూచించింది. రెండు దేశాలకు కేటాయించాల్సిన ప్రాంతాల పర్యవేక్షణకు బ్రిటీషు వారు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్‌ను రంగంలోకి దించారు. వృత్తిరీత్యా న్యాయాధికారి రాడ్‌క్లిఫ్‌ను సరిహద్దు కమిషన్‌కు చైర్మన్‌గా నియమించారు. ఒక దేశాన్ని రెండు స్వతంత్ర దేశాలుగా విడగొట్టే గీత గీయడానికి ఈ కమిషన్‌ను నియమించారు. ఢిల్లీ దేశ విభజన అనంతరం దాదాపు 1.5 కోట్ల మంది తమ నివాస ప్రదేశాలను వదిలి రాడ్‌క్లిఫ్ గీతకు అటూ ఇటూ ప్రయాణించారు. వారిలో కొందరు కాలినడకన, మరికొందరు రైళ్లలో, బస్సుల్లో రవాణా వసతి ఏది దొరికితే దానిలో గీత దాటారు. ఈ సందర్భంగా జరిగిన మతోన్మాద మారణకాండలో దాదాపు పదిలక్షల మంది తమ ప్రాణాలు కోల్పోయారు. లక్షల కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డాయి. వేల మంది మహిళలపై లైంగిక దాడులు జరిగాయి. దేశవిభజనతో ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతానికి తరలివెళ్తున్న నిరాశ్రయులైన జనంతో ఢిల్లీ గుడారాల నగరంగా మారి పోయింది. ఇండ్లను, పుట్టి పెరిగిన ప్రాంతాలను వదిలి, మతకల్లోలాల్లో సర్వం పోగొట్టుకొని శరణార్థులుగా మారారు. పాకిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులదీ ఇదే పరిస్థితి. అదే సమయంలో ఢిల్లీ జనాభాలో.. వలస వచ్చిన ప్రజల సంఖ్య దాదాపు మూడోవంతు వరకు చేరుకున్న దంటే.. ఏ స్థాయిలో వలసలు జరిగాయో ఊహించుకోవచ్చు. నిట్టనిలువునా చీలిన పంజాబ్ లోనూ ఇదే పరిస్థితి. పలు కాలేజీలు వలస ప్రజల శిబిరాలుగా మారిపోయాయి. కనీస సౌకర్యాలు లేక, ఆహారం లేక జనం అలమటించిపోయారు. ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ ఆహారం రోజుకు ఒక చపాతీకి తగ్గించారు. ఆకలితో అల్లాడి వేల మంది మరణించారు. ఇంతటి దారుణం తరవాత కూడా పాక్ భారత్‌తో యుద్ధం చేసి ఓడిపోయింది ఆనాడే ఆక్రమిత కాశ్మీర్ సంగతి తేల్చి వుంటే ఇవాళ ఈ గతి ఉండేది కాదని చరిత్రకారులు అంటారు.

## విదేశాల్లో స్పిరిట్ తొలి షెడ్యూల్




కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలయికలో 'స్పిరిట్' పేరుతో బహుభాషా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్రిప్తి దిమ్రి కథానాయిక. ఈ సినిమా సెప్టెంబరు నెలాఖరున పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. అయితే తొలి షెడ్యూల్ మాత్రం విదేశాల్లో మొదలు కానుందని సమాచారం. దీనికోసం సందీప్ ఇప్పటికే మెక్సికో, ఇండోనేషియా, మలేషియా, బ్యాంకాక్ తదితర దేశాల్లో లొకేషన్లు రెక్కీ చేసి పెట్టుకున్నారు. సినిమాలోని కీలక షెడ్యూల్స్‌ను అక్కడే ప్లాన్ చేస్తున్నట్లు- తెలిసింది. ప్రభాస్ నవంబరు నాటికి సెట్లోకి అడుగు పెట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆయన ఈ భారీ యాక్షన్ ఎంటర్-టైనర్‌లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్ ఈ చిత్ర పాటల్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు- తెలిసింది.

## రావు బహద్దూర్‌గా సత్యదేవ్




'కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వెంకటేశ్ మహా చాలా రోజుల తర్వాత తన కొత్త సినిమాను ప్రారంభించాడు. వెంకటేశ్ మహా దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రావుబహదూర్. ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ -టైటిల్‌తో పాటు- ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఇందులో సత్యదేవ్ రావు బహదుర్ అనే జమీందార్ పాత్రలో కనిపించబోతున్నట్లు- తెలుస్తుంది. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్-టైనమెంట్స్ బ్యానర్‌లపై అనురాగ్ రెడ్డి, చింత గోపాలకృష్ణ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించబోతున్నారు. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. సత్యదేవ్ వృద్ధుడి పాత్రలో ఉండగా.. అతడి చూట్టు- చిన్నపిల్లలు ఉండడం చూడవచ్చు. ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది.

# చిత్రోదయం

# విడుదలకు ముందే కూలీ కలెక్షన్ల రికార్డు







రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో విడుదలవుతున్న చిత్రం 'కూలీ' విడుదలకు ముందే రికార్డులను సొంతం చేసుకుంది. తాజాగా ప్రీ బుకింగ్స్ ఓపెన్ చేయడంతో టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. దీంతో ఓవర్సీస్‌లో రికార్డు నమోదైంది. విడుదలకు రెండు రోజుల ముందే 'కూలీ' రెండు మిలియన్ల క్లబ్‌లో చేరిపోయింది. ప్రీమియర్స్‌లోనే ఈ స్థాయిలో వసూళ్లు సాధించిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. 2016లో రజనీకాంత్ నటించిన 'కబాలి' నార్త్ అమెరికాలో విడుదలకు ముందే 60 వేల డాలర్లు వసూళ్లు చేసిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇప్పుడు మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత ఆయన రికార్డును ఆయనే బ్రేక్ చేశారు. సూపర్‌స్టార్ రికార్డును బ్రేక్ చేయడం మళ్లీ ఆయనకే సాధ్యమని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'కూలీ' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్, సత్యరాజ్, సౌబిన్‌షాహిర్, మహేంద్రన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. తాజాగా విడుదల చేసిన పాటలు, -ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. 'కూలీ'తో లోకేశ్ మరో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించాడంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

# క్రీడోదయం

# ఈ ఏడాది టీమిండియా పూర్తి షెడ్యూల్ విడుదల

ఆసియా కప్ కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈసారి ఆసియా కప్ యూఏఈలో సెప్టెంబర్ 9 నుండి 28 వరకు జరగనుంది. భారత క్రికెట్ జట్టు గ్రూప్ %ూ%లో పాకిస్తాన్‌తో తలపడనుంది. ఇదే గ్రూపులో ఒమన్, యూఏఈ కూడా ఉన్నాయి. అంటే, సూపర్ 4కి భారత్, పాక్ అర్హత సాధించే బలమైన జట్లుగా ఉన్నాయి. ఒకవేళ సూపర్ 4కు చేరినా, మరోసారి భారత్, పాక్ మధ్య మ్యాచ్ జరగనుంది. మరోవైపు సెప్టెంబర్‌లోనే మహిళల ప్రపంచ కప్ కూడా ప్రారంభం కానుంది. ఈ సంవత్సరం టీమ్ ఇండియా పూర్తి షెడ్యూల్, మ్యాచ్‌ల వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు ఆడుతున్నాయి, వీటిని నాలుగు జట్ల చొప్పున 2 గ్రూపులుగా విభజించారు. ప్రతి జట్టు తమ గ్రూప్‌లోని 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడాల్సి వస్తుంది. గ్రూప్ నుంచి రెండు జట్లు సూపర్ 4కు అర్హత సాధిస్తాయి. సూపర్ 4లో ప్రతి జట్టు ఇతర 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఒకవేళ భారత్, పాక్ సూపర్ 4కి చేరుకుంటే.. మరోసారి దాయాదులు తలపడతాయి. ఆసియా కప్‌లో ఇండియా మొత్తం 6 మ్యాచ్‌లు ఆడుతుంది. ఫైనల్‌కు చేరుకుంటే, కనుక మొత్తం 7 మ్యాచ్‌లు అవుతాయి.




సెప్టెంబర్ 14న భారత్, పాక్ మధ్య ఒక మ్యాచ్ ఖచ్చితంగా ఉంది. గ్రూప్ %ూ% నుంచి భారత్, పాకిస్తాన్ సూపర్ 4కి వెళ్లే అవకాశం ఉంది, ఆ మ్యాచ్ తేదీ గ్రూప్ దశ ముగిసిన తర్వాత నిర్ణయిస్తారు. ఒకవేళ భారత్, పాకిస్తాన్ జట్లు ఫైనల్‌కు చేరుకుంటే, ఆసియా కప్‌లో భారత్, పాక్ మధ్య మొత్తం 3 మ్యాచ్‌లు జరుగుతాయి. 28వ తేదీన ఆసియా కప్ ముగిసిన తర్వాత, టీమ్ ఇండియా వెస్టిండీస్‌తో 2 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. దీని తరువాత, ఆస్ట్రేలియా పర్యటనలో 3 వన్డేలు మరియు 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడబడుతుంది. ఇక్కడ విరాట్ కోహ్లీ మరియు రోహిత్ శర్మ తిరిగి వస్తున్నారు, వీరు ఇప్పుడు %ాణ×% ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నారు. దీని తరువాత భారత్-దక్షిణాఫ్రికా టెస్ట్, వన్డే మరియు టీ20 సిరీస్ ఉంటుంది. భారత మహిళల జట్టు సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌తో 2 వార్మప్ మ్యాచ్‌లు ఆడనుంది. భారతదేశంలో జరగనున్న ప్రపంచ కప్‌లో టీమిండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 30న శ్రీలంకతో ఉంది.

## పరాగ్ కారణంగానే రాజస్థాన్ నుంచి వెళ్లిపోతున్నాడా?

రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ తనను జట్టు నుంచి వదిలేయాలని మేనేజ్?మెంట్?కు విజ్ఞప్తి చేశాడంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ వ్యవహారంపై రాజస్థాన్ ఫ్రాంచైజీ నుంచి ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. కానీ, తాజాగా దీనిపై చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ఆటగాడు సుబ్రహ్మణ్యం బద్రినాథ్ స్పందించాడు. జట్టును వీడాలన్న శాంసన్ నిర్ణయానికి, రాజస్థాన్ యంగ్ ప్లేయర్ రియాన్ పరాగ్ కారణం అని ఆరోపించాడు. తన యూట్యూబ్ ఛానెల్?లో మాట్లాడుతూ బద్రినాథ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. రాజస్థాన్ రాయల్స్ జట్టులో 23ఏళ్ల రియాన్ పరాగ్ ప్రభావం పెరుగుతుందని బద్రినాథ్ అన్నాడు. 2025 ఐపీఎల్?లో తొలి మూడు మ్యాచ్?లకు పరాగ్ రాజస్థాన్?ను కెప్టెన్?గా వ్యవహరించాడని, అంతేకాకుండా లీగ్ మధ్యలో శాంసన్ గాయపడి బెంచ్?కు పరిమితమైనప్పుడు కూడా అతడే సారథిగా ఉన్నాడని గుర్తుచేశాడు. దీంతో ఫ్రాంచైజీ మేనేజ్?మెంట్ పరాగ్?ను కెప్టెన్?గా పరిగణించడం వల్లే శాంసన్ రాజస్థాన్?ను వీడాలనుకుంటున్నాడేమోనని బద్రినాథ్ అభిప్రాయపడ్డాడు."శాంసన్ రాజస్థాన్?ను విడిచి వెళ్లిపోవాలనుకోవడానికి పరాగ్? కారణం అని నాకు అనిపిస్తుంది. మేనేజ్?మెంట్ పరాగ్?ను కెప్టెన్?గా పరిగణిస్తే, శాంసన్ లాంటి ఆటగాడు ఇంకా అక్కడ ఎందుకు ఉంటాడు?" అని బద్రినాథ్ అన్నాడు. అలాగే శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు వెళ్తాడన్న ప్రచారంపై కూడా మాట్లాడాడు. ఒకవేళ శాంసన్ సీఎస్కే జట్టులోకి వెళ్తే, తుది జట్టు ఎంపిక మరింత కష్టంగా ఉంటుంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, ఆయూశ్ మాత్రే, డివాల్డ్ బ్రెవిస్ లాంటి నాణ్యమైన ప్లేయర్లు ఉండగా, శాంసన్?ను టాప్?లో ఆడించడం సవాలే అని అన్నాడు. "ఒకవేళ శాంసన్ చెన్నైలోకి వస్తే, అతడు ఎమ్?ఎస్ ధోనీకి రిప్లేస్?మెంట్ కావొచ్చు. శాంసన్ టాప్ మూడు లేదా నాలుగు స్థానాల్లో వచ్చే బ్యాటర్. అంతేకాని అతడు మిడిలార్డర్?లో ఐదు లేదా ఆరు అంతకంటే కింది స్థానాల్లో సెట్ అవ్వడు. కానీ, చెన్నై టాపార్డర్?లో ఇప్పటికే గైక్వాడ్, మాత్రే, బ్రెవిస్?తో బలంగా ఉంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609